S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 326 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 7 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

అదనంగా మరో 25శాతం సుంకాల విధింపు

ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడి సంతకం

02

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు.




## జీవీఎంసీలో వైకాపాకు షాక్

స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి గెలుపు

10 స్థానాల్లో కూటమికి 9..వైకాపాకు ఒకటి

05



## ఉత్తరాఖండ్ వరదల్లో 28మంది కేరళ పర్యాటకుల గల్లంతు



- దాదాపు 413 మంది యాత్రికులను రక్షించిన రెస్క్యూ బృందం
- ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు తెలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి.

04

## ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

04





## బీసీ రిజర్వేషన్లపై కక్ష ఎందుకు?

తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?

42శాతం రిజర్వేషన్లు ఇస్తారా! గద్దె దింపాలా?

### రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

02



ఎక్స్ వేదికగా రాహుల్ వెల్లడి

బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది అని 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

### తెలంగాణ పోరాటానికి మద్దతు


మహాధర్నాకు హాజరై కనిమొళి సంఘీభావం

02

- మోడీపై విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఉద్వేగపూరిత ప్రసంగం
- బీజేపీ, బీఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన సీఎం

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6:** బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు.

మిగతా 2 లో




## రాహుల్‌గాంధీకి ఊరట

- అమిత్‌షాపై పరువునష్టం వ్యాఖ్యలు
- బెయిల్‌మంజూరు చేసిన కోర్టు




## సృష్టి కేసులో 17 మంది అరెస్టు

వివరాలు 2లో..



## రాష్ట్రంలో నూతన బార్ పాలసీ

05

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

'స్త్రీశక్తి' పథకానికి 15న రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం

అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు

వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తిరిదే భూమి

నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

## నైపుణ్య వృద్ధితో ఉపాధి

**విజయవాడ:** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్ లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నగరంలోని నోవాటెల్ హెూటల్ లో "సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ

మిగతా 5 లో



20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం

సెప్టెంబర్ 1వ తేదీన నైపుణ్యం పోర్టల్ ప్రారంభిస్తాం

గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో మంత్రి నారా లోకేశ్



## ఫామ్‌హౌస్‌లో అమ్ముడుపోలే

ప్రజలను మరచి పార్టీ విన్యాసాలు

గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. మొయినా బాద్ ఫామ్‌హౌస్‌లో జీబీఆర్ రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు.

02

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 6:** గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు %×ఎఫ్% చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మ-రోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటల్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది. ఈ కేసు కేంద్రం దృష్టికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే.. చిన్నారుల అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించనున్నాయి.

# సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన

**తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు**

**హైదరాబాద్, ఆగస్ట్ 6:** అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటుంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు-డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.

# రాహుల్ గాంధీకి ఊరట

**హైదరాబాద్, ఆగస్టు 6:** కేంద్రం హెూం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జారా?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

# 42.6% వృద్ధి నమోదు చేసిన టైటాన్ ఇంటెక్

titanintech
EMPOWERING INNOVATION

**హైదరాబాద్, ఆగస్టు 6 :** వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ కేంద్రాల్లో ఒక్కటైన హైదరాబాద్‌కు చెందిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ ఈ ఏడాది జూలై 31న జరిగిన తన బోర్డు సమావేశం ఫలితాలను ప్రకటించింది. కంపెనీ నికర అమ్మకాలు రూ. 4.97 కోట్లుగా నమోదయ్యాయని, 26వ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ. 4.82 కోట్లుగా ఉందని నివేదించింది. వడ్డీ, పన్నులు, తరుగుదల రుణ విమోచనకు ముందు ఆదాయాలు 20.9% పెరిగి రూ. 1.62 కోట్లకు చేరుకుంది. నికర లాభం 42.6% పెరిగి రూ. 0.64 కోట్లకు చేరుకుంది. దీంతో ఒక్కో షేరుకు ఆదాయం రూ. 0.20కి పెరిగింది. నికర అమ్మకాలు వరుసగా ఈ ఏడాది నాలుగో త్రైమాసికంలో రూ. 5.78 కోట్ల నుంచి 2026 మొదటి త్రైమాసికంలో రూ. 4.97 కోట్లకు తగ్గాయి. దీంతె కంపెనీ అధీకృత వాటా మూలధనాన్ని రూ. 55 కోట్ల నుంచి రూ. 100 కోట్లకు పెంచడానికి బోర్డు ఆమోదం తెలిపింది. లిక్విడిటీని పెంచేందుకు, వాటాదారుల స్థావరాన్ని విస్తృతం చేయడానికి, రిటైల్ పెట్టుబడిదారులకు షేర్లను మరింత సరసమైనదిగా చేయడానికి ఈక్విటీ షేర్ల సబ్-డివిజన్ (స్ప్లిట్)తో పాటు రూ. 10 నుంచి రూ. 1కి (1:10 స్ప్లిట్) ఇది జరుగుతుంది. విభజనకు రికార్డ్ తేదీని సకాలంలో ప్రకటించనున్నారు. అలాగే వారెంట్ల మార్పిడి తర్వాత 8,00,000 ఈక్విటీ షేర్లను కేటాయించడానికి బోర్డు ఆమోదం తెలిపింది. వీటిలో 3,00,000 షేర్లను డేవిష్ క్లోతింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 5,00,000 షేర్లను సింగిల్ పాయింట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్‌కు చేర్చారు. టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జమీర్ అహమ్మద్ కొట్టాల మాట్లాడుతూ 'షేర్ క్యాపిటల్ విస్తరణ, స్టాక్ స్ప్లిట్, ఏఐ-ఆధారిత త్రీడీ విద్యా సాంకేతికతలలో పెట్టుబడులు వంటి వ్యూహాత్మక చొరవలతో కలిపి త్రైమాసిక పనితీరు దీర్ఘకాలిక వాటాదారుల విలువతో పాటు సాంకేతిక నాయకత్వాన్ని సృష్టించడంపై బలమైన దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. అదనంగా, కంపెనీ రూ. 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దాని మార్గదర్శక ప్రాజెక్ట్ 'త్రీడీ డిస్ప్లే అండ్ ఏఐ-ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ ప్లాట్‌ఫామ్' కోసం ఆర్ అండ్ డీ వ్యయంలో 4.5 కోట్లు. ఈ చొరవ ఏఆర్/వీఆర్ కంటెంట్ డెవలప్‌మెంట్, గ్లాసెస్-ఫ్రీ త్రీడీ డిస్ప్లేలు, ఏఐ- పవర్డ్ గెస్చర్ కంట్రోల్ సిస్టమ్‌లు.. ఇంజినీరింగ్, మెడికల్, వృత్తితో పాటు సైన్స్ ఎడ్యుకేషన్ రంగాలకు ఉపయోగపడే పాఠ్యాంశాలతో త్రీడీ సిమ్యులేషన్ లైబ్రరీల అభ్యాస పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టనుంది. టైటాన్ ఇంటెక్ ఈ ప్రాజెక్ట్‌లో 2026 ఆర్థిక సంవత్సరంలో రూ. 10%-%15 కోట్ల పెట్టుబడులను ప్లాన్ చేస్తుంది. 2027 ఆర్థిక సంవత్సరం నుంచి ఏడేళ్ల రుణ విమోచన కాలం ఉండనుంది.

# బీసీ రిజర్వేషన్లపై కక్ష ఎందుకు?

మొదటి పేజీ తరువాయి



2029లో మోడీని గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని.. ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42శాతం ఇవ్వాలని 2 బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్షగట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్, రాష్ట్రపతికి పంపించారు. 50శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. 4 నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా? మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది? తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా? ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా? పేరు బంధం తెగిన తెరాస పేగుబంధం తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు ఇటు గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు. వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్‌హౌస్‌లో అమ్ముడుపోలే

**మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు**



**నాగర్ కర్నూలు,ఆగస్ట్ 6:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. పేదరిక నిర్మూలన.. ప్రజల పక్షమే తన పంతమని పేర్కొన్నారు. తనకు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అది నాయకత్వం నుంచి పిలుపు వచ్చిందన్నారు. కానీ తన వాయిస్ ప్రజల పక్షాన బతికి ఉండాలంటే.. స్వేచ్ఛ ఉన్న పార్టీ తనకు కావాలని పేర్కొన్నారు. తొందరలో తన దారి ఏమిటో నిర్ణయిస్తానని స్పష్టం చేశారు. బుధవారం నాగర్ కర్నూలులో గువ్వల బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ.. అసమర్థ నాయకత్వం కుట్రలు చేసి తనను ఓడించిందంటూ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. అన్యాయాన్ని ఎదిరించే పాత్రను ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ పోషించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు కష్టకాలంలో పార్టీ అధినాయకత్వం అండగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో అది చేయకుండా.. అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం చేసుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జీబీఆర్ రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు. గువ్వల బాలరాజు అంటేనే ఒక సెన్సేషన్.. జీబీఆర్ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడకూడదంటే ఒప్పుకోడంటూ తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు. తనతో కలిసి రవాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. మరోవైపు.. గువ్వల బాలరాజు ఆడియో అంటూ ఒక కథనం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అదీకాక మరికొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకోనున్నారన ప్రచారం సాగుతోంది. ఆయనతో పార్టీ బీఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు సైతం గువ్వల బాలరాజు బాటలోనే నడవనున్నారనే ఒక చర్చ సైతం సాగుతోంది.

# భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

**అదనంగా మరో 25శాతం సుంకాల విధింపు**

**ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడి సంతకం**



**వాషింగ్టన్, ఆగస్ట్ 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా అన్నంత పనీ చేశారు. రష్యా నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగోళ్లు జరుపుతున్నందునే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఒకవేళ ఈ సుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుంకాలు వడ్డించాలని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అధ్యక్షుడు సవరించొచ్చని వైట్‌హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఒక్కో దేశాన్ని తన దారికి తెచ్చుకునే ఎత్తుగడలో భాగంగా ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై సుంకాలు విధించారు. తాజాగా రష్యా చమురును కొనుగోళ్లను నిలిపివేయలేదన్న కారణంతో భారత్‌పై ఏకంగా 50 శాతం టారిఫ్ మోపారు. దీంతో చైనా తర్వాత ఆసియాలో అత్యధిక టారిఫ్‌లు ఎదుర్కొంటు-న్న దేశంగా భారత్ నిలిచింది. ప్రస్తుతం చైనా ఉత్పత్తులపై 51 శాతం సుంకం అమెరికా విధిస్తోంది. మలేసియాపై 25 శాతం, శ్రీలంకపై 30, వియత్నాంపై 20 శాతం, ఇండోనేసియాపై 19 శాతం చొప్పున ట్రంప్ టారిఫ్ విధించారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా జపాన్‌పై 15 శాతం టారిఫ్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు- ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు.

# బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6:** కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు

**మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటించిన కనిమొళి**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6:** బీసీ రిజర్వేషన్లు పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పు డూ మద్దత్తుగా ఉంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు-లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు.

# గాంధీ కుటుబాన్ని పొగడడానికే బీసీ ధర్నా

**జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6:** జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. సీఎం రేవంత్‌కు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు.



# బీసీలపై కాంగ్రెస్‌ది దొంగ ప్రేమ

- 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం
- కేంద్ర మంత్రి బండిసంజయ్



**హైదరాబాద్, ఆగస్టు6 :** 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్పా బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

# ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

- కాంగ్రెస్‌పై కవిత ఘాటు విమర్శలు



**హైదరాబాద్, ఆగస్టు 6:** బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ జగిత్యాల ఆర్టీఏ

**జగిత్యాల, ఆగస్టు 6:** తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్ ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు.

# రైల్వేస్టేషన్ల పరిధిలో బ్యాటరీ స్వాపింగ్ కేంద్రాలు



- ఇండోఫాస్ట్ ఎనర్జీతో చేతులు కలిపిన భారతీయ రైల్వే
- హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలో కేంద్రాలు
- 25 రైల్వేస్టేషన్లలో 80 కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 6:** దేశంలో ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ ప్రొవైడర్ ఇండోఫాస్ట్ ఎనర్జీతో భారతీయ రైల్వేశాఖ చేతులు కలిపింది. ఇంధన దిగ్గజమైన ఇండియన్ ఆయిల్, సుస్థిర మొబిలిటీ సంస్థ అయిన సన్ మొబిలిటీలతో 50-50 జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలోని కీలక రైల్వేస్టేషన్ల వద్ద అత్యాధునిక బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ భాగస్వామ్యం కింద ఇప్పటికే 25 రైల్వేస్టేషన్ల పరిధిలో మొత్తం 80 స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వీటిలో 56 స్వాపింగ్ స్టేషన్లు సికింద్రాబాద్ డివిజన్‌లో, మరో 24 హైదరాబాద్ డివిజన్‌లో ఉన్నాయి. రాబోయే మూడు నెలల్లో ఇంకో 40 స్వాపింగ్ స్టేషన్లనూ ఏర్పాటు కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఇంధన మిషన్‌కు తోడ్పాటు అందించి, విద్యుత్ వాహనాల వాడకాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఈ చొరవ ఎంతగానో ఉపయోగపడనుంది. ప్రయాణికులు, వ్యాపార కోణాల్లో ఎలా చూసినా ఈ స్వాపింగ్ స్టేషన్లు రోజువారీ అవసరాలను తక్షణం తీర్చడమే కాకుండా.. స్వచ్ఛమైన, హరిత భవిష్యత్తును అందించడానికి మార్గం సుగమం చేస్తాయి. దక్షిణ మధ్య రైల్వేలో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా ఇతర డివిజన్లు కూడా ఈ మార్గంలో పయనించే అవకాశం ఉంది. వ్యూహాత్మకంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఉన్న ఈ స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం, నిర్వహించడం రెండు పనులూ ఇండోఫాస్ట్ ఎనర్జీయే చూసుకోనుంది. రాబోయే మూడేళ్లలో 40 నగరాల్లో 10వేల స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నది ఇండోఫాస్ట్ ఎనర్జీ లక్ష్యం. తద్వారా మెరుపువేగంతో 10 లక్షల మంది ఈవీ వాడకం దారులు తమ బ్యాటరీలను మార్చుకుని చక్కగా వెళ్లిపోవచ్చు. ఈ సందర్భంగా ఇండోఫాస్ట్ ఎనర్జీ సీఈఓ అనంత్ బద్జాత్య మాట్లాడుతూ 'హైదరాబాద్ నగరంలోని మా ఆపరేషనల్ స్టేషన్లు ఇప్పటికే చివరి మైలు కనెక్టివిటీని ప్రోత్సహిస్తూ డెలివరీ సేవలకు సాధికారత అందిస్తూ ఈ రంగానికి ప్రాణవాయువులా నిలిచింది. బ్యాటరీ స్వాపింగ్‌కు విపరీతంగా పెరుగుతున్న డిమాండ్ పట్టణాల్లోని మా కేంద్రాల్లో సుస్థిర మొబిలిటీ పరిష్కారాలను అందరికీ అందుబాటులోకి తేవాల్సిన అవసరాన్ని చెబుతోంది. ఈ పరిమాణాత్మక ప్రయాణంలో ఇప్పుడు భారతీయ రైల్వేశాఖతో భాగస్వామ్యం పొందడం మాకు గర్వకారణం' అన్నారు. దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్‌ఎం) ఆర్. గోపాలకృష్ణన్ మాట్లాడుతూ 'మా మౌలిక సదుపాయాలు, ఆపరేషన్ల ద్వారా సుస్థిర ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి భారతీయ రైల్వేశాఖ కట్టుబడి ఉంది. దక్షిణ మధ్య రైల్వేతో తొలిసారిగా ఇండోఫాస్ట్ ఎనర్జీతో కుదిరిన ఈ భాగస్వామ్యం స్వచ్ఛమైన, సమర్థమైన రవాణా వ్యవస్థను అందించడంలో మంచి ముందడుగు. మా ప్రాంగణాల్లోనే బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు మరింత సులభంగా, వేగంగా, హరిత ప్రయాణంతో ఇంటికి వెళ్లగలరు. ఇది కర్బన ఉద్గారాలను తగ్గించడంతో పాటు స్టేషన్ పరిసరాల్లో రద్దీని అరికడుతుంది' అని పేర్కొన్నారు.



# మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే : జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట, ఆగస్టు6 :** వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, కేసీఆరే మళ్లీ సీఎం అవుతారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. అది కాళేశ్వరం కమీషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శించారు. అసలు కమీషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణాకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం నీళ్ళ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ది కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చుకునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

## వేధింపుల కేసులో రేవణ్ణ పిటిషన్



**బెంగుళూరు, ఆగస్టు 6:** జేడీయూ ఎంపీ, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసు నుంచి బయటపడేసేందుకు అతడి తండ్రి, జేడీయూ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. తన కుమారుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలంటూ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. పని మనిషిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలతో హసన్ జిల్లాలోని హొలెనరసిపుర పోలీస్‌స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణపై కేసు నమోదైంది. దాంతోపాటు అతడిపై మరో మూడు లైంగిక వేధింపుల కేసులు కూడా నమోదయ్యాయి. వాటిలో ఒక కేసులో ఇటీవల ప్రజాప్రతినిధుల కోర్టు ప్రజ్వల్‌ను దోషిగా తేల్చింది. అతడికి జీవితఖైదు కూడా విధించింది. ఈ నేపథ్యంలో హొలెనరసిపుర పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని హెచ్‌డీ రేవణ్ణ హైకోర్టును ఆశ్రయించారు.

# రాష్ట్ర సాధనే ఊపిరిగా బతికిన జయశంకర్‌సార్

### ఆయన సేవలను ఎప్పటికీ వెలకట్టలే: హరీశ్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 6:** జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి ఎప్పటికీ వెలకట్టలేమని పేర్కొన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో వారి జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో మాజీ సీఎం కేసీఆర్ చేర్పించారని గుర్తుచేశారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ, భూపాలపల్లి జిల్లాలకు వారి పేరు పెట్టడంతో పాటు, ఏటా ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా నిర్ణయించారని తెలిపారు. జయశంకర్ సార్.. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారి మార్గంలో పయనించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### మహిళా ప్రతినిధి పట్ల పోలీసు చర్యలు బాధాకరం : హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని, మొట్టమొదటి మహిళా హోంమంత్రి, సీనియర్ శాసన సభ్యురాలు అయిన సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా? మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. సబితపై అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కోరారు.





## సంపాదకీయం



# ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉ ంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# 28మంది కేరళ పర్యాటకుల గల్లంతు

- దాదాపు 413 మంది యాత్రికులను రక్షించిన రెస్క్యూ బృందం
- ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

**డెహ్రాడూన్, ఆగస్ట్ 6:** ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలోని ధరాలి, సుఖీ గ్రామాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షం కారణంగా మెరుపు వరద ధరాలి గ్రామాన్ని సగం తుడిచిపెట్టేసిసింది. కళ్ల ముందే ఇళ్లు, వాహనాలు కొట్టుకుపోయాయి. ప్రాణాలు రక్షించుకునేందుకు పరుగెత్తుతున్న వారిని వరద రాకాసిలా ముంచెత్తింది. దీంతో పదుల సంఖ్యలో జనాలు బురదలో కూరుకుపోయారు. ఇండ్లు, హోటళ్లను బురద ముంచెత్తింది. దాదాపు 25 హోటళ్లు కొట్టుకుపోయాయి. వరద కారణంగా ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు తెలుస్తోంది. ఉత్తరకాశి నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, సహాయక బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు జరుగుతున్నాయి. వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130మందికి పైగా ప్రజలను రక్షించారు. కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

### చిక్కుకుపోయిన యాత్రికులు

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు



మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్–సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

**ఢిల్లీ, ఆగస్టు 6:** దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్–3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.




# ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

- ఈసీకి సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

### ఆగస్టు 31 నుంచి రెండ్రోజుల పర్యటన



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 6 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

# సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలు ఓకే

- రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వాడొద్దు
- పిటిషనర్‌ను హెచ్చరించిన సుప్రీం కోర్టు






**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ. 10లక్షల జరిమానా విధించింది.

# రాష్ట్రంలో నూతన బార్ పాలసీ





**అమరావతి :** రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించడంతోపాటు- తమ సింగపూర్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చంద్రబాబు పంచుకున్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ బీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు- తెలిపారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేబినెట్ మంత్రులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అయితే ఆగస్ట్ 15వ తేదీ.. స్వాతంత్ర దినోత్సవమని.. ఆ రోజు చాలా కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు విన్నవించారు. కానీ టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. ఇక ఈ కేబినెట్ సమావేశంలో కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభానికి ముందే.. ఆటో డ్రైవర్లను పిలిపించి వారితో మాట్లాడాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో సూచించారు. ఈ సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆటో డ్రైవర్లను వెంటనే పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు- చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రానని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు.. అక్కడికి వెళ్లి సింగపూర్ మంత్రులను బెదిరించారని చెప్పారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి జరిగిందని తెలిపారు. అలాగే సీడ్ క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు- పేర్కొన్నారు. అందుకు వాళ్లు సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానన్నారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్‌లో భాగంగా ఏపీకి పెట్టు-బడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన వరుసగా భేటీ-లు నిర్వహించారు. ఆ క్రమంలో పెట్టు-బడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు.

ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టు-బడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించారు. అదే విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సీఎం చంద్రబాబు సందర్శించిన విషయం విదితమే. ఈ సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీ-జీ భరత్, పి నారాయణతోపాటు- పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ పర్యటనను ముగించుకుని జులై 30వ తేదీన చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీ-జీ భరత్‌లు అమరావతికి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే.జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు- చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు- సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.



## నైపుణ్య వృద్ధితో ఉపాధి అవకాశాలు

మొదటి పేజీ తరువాయి

కాన్ఫరెన్స్ కు మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడం, సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీని తీర్చిదిద్దడమే కాదు.. ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేసే దిశగా ఈ కాన్ఫరెన్స్ ను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా మన యువతకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దేశంలో ఏ పార్టీ సాధించని విధంగా కూటమి ప్రభుత్వం 94శాతం స్ట్రైక్ రేట్ తో 164 సీట్లను కైవసం చేసుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, గుంటూరు, కృష్ణాను క్యాంటమ్ వ్యాలీ హబ్ గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్ గా, మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేస్తాం. ప్రతి వంద కి.మీలకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్ తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా య-ువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్ ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువగళం పాదయాత్ర సమయంలో అనంత జిల్లాలోని కియా యాన్సిలరీ యూనిట్స్ లో మహిళలు పనిచేయడం చూశాను. ఓ మహిళ నా వద్దకు వచ్చి నాతో పాటు నడిచారు. ఏం చేస్తున్నారని ఆ మహిళను ప్రశ్నించగా.. తాను కియా యాన్సిలరీ యూనిట్స్ లో పనిచేస్తున్నానని, గతంలో సాధారణ గృహిణిగా ఉన్న తాను ఇప్పుడు నెలకు రూ.40వేలు సంపాదిస్తూ కుటుంబానికి అండగా నిలిచానని గర్వంగా చెప్పారు. ఇప్పుడు కుటుంబంలో తనకు ఎంతో గౌరవం దక్కుతోందని చెప్పారు. ఒక్క కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లాలో వచ్చిన మార్పు ఇది. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి. అందుకే విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సీబీజీ ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై సీఎం చంద్రబాబు చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిని చాలా ప్రాముఖ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం ప్రైవేటు సెక్టార్ తో కలిసి పనిచేస్తాం. ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ సదస్సులో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, నెడ్ క్యాప్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎం. కమలాకర్, స్వనీతి ఇన్షియేటివ్ సీఈవో రిత్వికా భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం

**విచారణకు చెవిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, శివా రెడ్డి హాజరు**

**విజయవాడ :** లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ స్కాం కేసులో సిట్ ఎదుట విచారణకు చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివా రెడ్డి హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డి అరెస్టు తరువాత ఈ సంస్థ ప్రతినిధులను విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు వారు బుధవారం విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో వీరి సంస్థ ఖాతాల్లోకి డబ్బు బదిలి అయినట్లు- వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. ఈ విషయంపై ర ప్రాజెక్ట్స్ బ్యాంక్ లావాదేవీలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుంటు-న్నారు సిట్ అధికారులు. లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నిన్న వాదనలు ముగిశాయి. ఇరువైపు వాదనలు విన్న ఏసీబీ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇదే కేసులో అరెస్టయిన ఆయన.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## జీవీఎంసీలో వైకాపాకు షాక్

**విశాఖపట్నం :** విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ- మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకోగా, బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అతి కష్టం మీద ఈ సీటును గెలుచుకుందని తెలుస్తోంది. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ-ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను -కై-వసం చేసుకుంది. ఈ రోజు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 వరకు ఈ ఓటింగ్ పక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 92 మంది తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు- తెలుస్తుంది. అందుకే వైసీపీ ఘన విజయం సాధించిందనే వాదన వినిపిస్తోంది. ఎందుకంటే.. గతేడాది జరిగిన ఇవే ఎన్నికల్లో 10కి 10 స్థానాలు కూటమిలోని పార్టీలు గెలుచుకున్నాయి. కానీ ఈ సారి ఒక స్థానాన్ని కూటమి కోల్పోయింది. ఇక ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. అలాగే ఒక్క స్థానాన్ని ఎందుకు కోల్పోయామనే అంశంపై సైతం సమీక్షించు కుంటామని కూటమిలోని పార్టీల నేతలు పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో కూటమి పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నట్లు అయింది.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**సమష్టి కృషి, పటిష్ట భాగస్వామ్యంతో స్నేహపూర్వక వాతావరణం**

**బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి**

**విజయవాడ :** బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని.. సమష్టి కృషితో, పటిష్ట భాగస్వామ్యంతో ఎన్‌టీఆర్ జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దుదామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అన్నారు. బుధవారం కానూరులోని రీజనల్ -ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అధ్యక్షతన ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి సమన్వయ సమావేశం జరిగింది. బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం- 2009, బాలల న్యాయ చట్టం-2015, పోక్సో చట్టం-2012, బాలల హక్కుల చట్టం-2005 తదితరాలపై స్త్రీ శిశు సంక్షేమం, పోలీసు, పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్ విద్య తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బి.పద్మావతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ , ప్రైవేటు- పాఠశాలల్లో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీ-లు, ఈగల్ క్లబ్స్, యాంటీ- ర్యాగింగ్ కమిటీ-లు, శక్తి కమిటీ-లు తదితరాలతో పాటు- ఫిర్యాదుల బాక్సు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. బాలబాలికల హక్కుల పరిరక్షణకు, రక్షణ-సంరక్షణకు సమష్టి కృషి అవసరమన్నారు. అనాధ పిల్లలు, తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని.. వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో ఉండి చదువుకుంటు-న్న చిన్నారులకు వసతి పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామస్థాయి-లో బాల్య వివాహాలు నిషేధ, పర్యవేక్షణ కమిటీ-లు తప్పనిసరిగా ఏర్పాటు-చేసి, బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చేందుకు కృషిచేయాలన్నారు. ఎక్కడైనా అనాధ పిల్లలు ఉన్నట్లయితే వెంటనే జిల్లాలోని బాలల సంరక్షణ విభాగానికి తెలియజేయాలని.. పిల్లలకు స్పాన్సర్‌షిప్ కింద నెలకు రూ. 4 వేలు అందుతాయని తెలిపారు. బాలబాలికలకు సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, ఆరోగ్యకార్డుల జారీ తదితరాలపైనా సమావేశంలో చర్చించి.. బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి దిశానిర్దేశర చేశారు. వైద్య ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం , గిరిజన సంక్షేమం, జిల్లా బాలల సంరక్షణ విభాగం, ఫన్ స్టాప్ సెంటర్ తదితర విభాగాల అధికారులతోనూ సమీక్షించి ఆయా శాఖల పరిధిలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకుంటు-న్న చర్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎన్‌టీ-ఆర్ జిల్లా డీఈవో యూవీ సుబ్బారావు, స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, ఆర్ఐవో బి.ప్రభాకర్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ- మెంబర్ రవి భార్గవ్, సాంఘిక సంక్షేమ అధికారి బి.రమాదేవి, మైనారిటీ- సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బానీ, డిప్యూటీ- లేబర్ కమిషనర్ ఆశారాణి, సీడీపీవోలు, ఎంఈవోలు, డీసీపీయూ సిబ్బంది, వివిధ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీలు, నియామకాలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ గా ఎస్.రవీంద్ర బాబును నియమించింది. అలాగే వెయిటింగ్‌లో ఉన్న పలువురు అధికారులను కమిషనర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసు బాబును నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ టీ-పీఆర్వోగా నియమించింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా జి. రవి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా పి. భవానీ ప్రసాద్, శ్రీకాకుళం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ- సెక్రటరీ గా ఎల్ . సురేష్ లను నియమించింది. అలాగే సాలూరు మున్సిపల్ కమిషనర్ గా టి.టి.రత్నకుమార్, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ- సహాయ కమిషనర్ గా డి. కొండయ్యలను నియమించింది. కదిరి మున్సిపాలిటీ- శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి ప్రహ్లాద్ ను కమలాపురం మున్సిపల్ కమిషనర్ పోస్టుకు బదిలీ చేస్తూ.. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దిశగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ను ఆదేశించారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన పాఠశాల బస్సు

**విద్యార్థులకు తప్పిన ప్రమాదం**

**ముదినేపల్లి :** ఏలూరు జిల్లా ముదినేపల్లి మండ లం పెద్దకామనపూడిలో పెద్దప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో స్కూలు పిల్లలు క్షేమంగా బయపటడ్డారు. ప్రైవేటు- పాఠశాల బస్సు ప్రమాదానికి గురైంది. స్టీరింగ్ రాడ్ విరగడంతో అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. స్థానికులు వెంటనే స్పందించి బస్సు అద్దాలు పగలగొట్టి విద్యార్థులను బయటకు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 27 మంది విద్యార్థులు ఉన్నారు. గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## వేధింపుల కేసులో హెచ్‌డీ రేవణ్ణ పిటిషన్



**బెంగుళూరు :** జేడీయూ ఎంపీ, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసు నుంచి బయటపడేసేందుకు అతడి తండ్రి, జేడీయూ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. తన కుమారుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలంటూ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. పని మనిషిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలతో హసన్ జిల్లాలోని హొలెనరసిపుర పోలీస్‌స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణపై కేసు నమోదైంది. దాంతోపాటు అతడిపై మరో మూడు లైంగిక వేధింపుల కేసులు కూడా నమోదయ్యాయి. వాటిలో ఒక కేసులో ఇటీవల ప్రజాప్రతినిధుల కోర్టు ప్రజ్వల్‌ను దోషిగా తేల్చింది. అతడికి జీవితఖైదు కూడా విధించింది. ఈ నేపథ్యంలో హొలెనరసిపుర పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని హెచ్‌డీ రేవణ్ణ హైకోర్టును ఆశ్రయించారు.

# క్షేత్రస్థాయిలో కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలన

**మెదక్ ఆగస్టు06( సమయం న్యూస్). :** నర్సాపూర్ రెడ్డి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వేగం పెంచాలని, సత్ఫలితాలను ఇచ్చే దిశగాప్రత్యేక పాశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నర్సాపూర్ రెడ్డిపల్లి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన. పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి రిజిస్టర్ డెలివరీ రిజిస్టర్, మందుల స్టాక్ వివరాలు, సుదీర్ఘంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ. పురోగతిని పరిశీలించి త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం దశలవారీగా బిల్లు జమ చేస్తారని సొంతింటి కల నెరవేర్చుకోవాలని లబ్ధిదారులకు . పలు సూచనలు చేశారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించి డ్రై డే యాక్టివిటీ పటిష్టంగా అమలు కావాలని నీరు నిలవ ఉండకూడదని, దోమలు లార్వాలు వృద్ధి చెందకూడదని, మలేరియా డెంగ్యూ జిల్లాలో దరిదాపులు కూడా రాకూడదని ప్రజారోగ్యాన్ని రక్షించడంలో నిరంతరం శ్రమించాలన్నారు. నీరు నిల్వ ఉన్న పాత టైర్లు, గోళాలు, ఆయన పరిశీలించి దగ్గరుండి వాటిని కాళీ చేయించారు. క్యూలెక్స్ ఎనాఫిల్స్ దోమల వల్ల మలేరియా డెంగ్యూ జ్వరాలు . సోకుతాయని తగు



జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , ఎంపీడీవో ఇతర అధికారులు పాల్గొన్నారు

# హెట్రో ల్యాబ్స్ పరిశ్రమ సౌజన్యంతో విద్యార్థులకు యూనిఫామ్, బ్యాగ్‌లు పంపిణీ

**పటాన్ చెరు(జిన్నారం), ఆగస్టు 6 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో హెట్రో ల్యాబ్స్ పరిశ్రమ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, బ్యాగ్స్, బుక్స్ మెటీరియల్స్‌ను బుధవారం స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెట్రో పరిశ్రమ ప్రతినిధి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థిని, విద్యార్థులకు మా యాజమాన్యం తరఫున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారని, విద్యార్థులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోహెట్రో ల్యాబ్స్ పరిశ్రమ యాజమాన్య ప్రతినిధు లు భాస్కర్ రెడ్డి, భరత్, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మృదుల, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పి.భాస్కర్, వై.నరేందర్ గౌడ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.హెట్రో పరిశ్రమ సిబ్బందికి స్థానిక నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.





# పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

**అన్నారంలోని గుబ్బ కోల్డ్ స్టోరేజ్**



పటాన్ చేరు(గుమ్మడిదల), ఆగస్టు 6 (సమయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామ సమీపంలో గల గుబ్బ గోల్డ్ స్టోరేజ్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం రాత్రి 7 గంటల సమయంలో మొదలైందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సోలార్ ప్యానల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించ వచ్చని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుంది. కోల్డ్ స్టోరేజ్ లో వివిధ రకాల మెడికల్ సంబంధించిన వ్యాక్సిన్సు, రసాయనాలు ఉంటాయని పరిశ్రమలో పనిచేసే కార్మికుడు ఒకరు తెలిపారు. మంటలను అదుపులో తేవడానికి 8 ఫైర్ ఇంజన్ లతో సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. కానీ మంటలు అదుపులోకి రావడం లేదు. ఈ కోల్డ్ స్టోరేజ్ లో సుమారు 30 మంది కార్మికులు పనిచేస్తారని తెలుస్తుంది. వీరు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే పనిచేస్తారని సమాచారం. కోల్డ్ స్టోరేజ్ లోపట రసాయన డ్రామాలు ఉన్నాయన్న అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. పేలుడు దాటికి ఎలాంటి ప్రమాదం జరుగుతోందోనని స్థానికులు భయభ్రాంతులై ఉన్నారు. ప్రమాద స్థలానికి వచ్చిన జిల్లా పోలీస్ సిబ్బంది, పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పంపిస్తున్నారు. ప్రమాదానికి పూర్తి కారణాలు తెలియరాలేదు.



# పోలీసు అధికారులకు డిజిటల్ శిక్షణ


## - కృత్రిమ మేధస్సుపై రిఫ్రెషర్ కోర్సు





**హైదరాబాద్,ఆగస్టు 6, (సమయం న్యూస్) :** నేటి డిజిటల్ ప్రపం చంలో నేరాల తీరు వేగంగా మారిపో తున్న వేళ, పోలీస్ శాఖ సైతం టెక్నాలజీని తమ డ్యూటీలో సమర్థంగా ఉ వ యో గిం చా ల్సి న అవసరం పెరిగింది. ఈ నేపథ్యంలో మెద్చల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో పోలీసు అధికారులకు "పోలీసు రిఫ్రెషర్ కోర్సు %–% కృత్రిమ మేధస్సు మరియు డిజిటల్ యుగం" అనే అంశంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణలో గెస్ట్ ట్రైనర్‌గా పాల్గొన్న %ూ×% మరియు డిజిటల్ నిపుణుడు నికిలు గుండా గారు, ఆధునిక టెక్నాలజీని ఎలా వినియోగించాలో ప్రాక్టికల్ ఉదాహరణలతో వివరించారు.ఈ సెషన్‌లో సోషల్ మీడియా వేదికగా పోలీస్ శాఖ ఎలా ప్రజలతో నేరుగా కమ్యూనికేట్ చేయవచ్చు, అధికారిక సమాచారం ఎలా పంచుకోవాలి, ఫేక్ న్యూస్‌ను ఎలా ఎదుర్కోవాలి, %ూ×% టూల్స్‌ను ఉపయోగించి విచారణను ఎలా వేగవంతం చేయాలో ముక్యంగా చూపించారు. డీప్‌ఫేక్, ఫిషింగ్ స్కామ్స్, డిజిటల్ ఫోరెన్సిక్ టూల్స్, సోషల్ మీడియా అనాలిసిస్, వాయిస్ రికగ్నిషన్ వంటి అంశాలపై పోలీసులకు అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా, "పోలీసులకు టెక్నాలజీ ఇప్పుడు ఒక ఆయుధం లాంటిది. దాన్ని సమర్థవంతంగా వాడటం నేర్చుకోవాల్సిన అవసరం ఈ శిక్షణ ద్వారా స్పష్టమైంది," అని నికిలు గుండా గారు పేర్కొన్నారు.

ఈ శిక్షణను ప్రిన్సిపాల్ పి. మధుకర్ స్వామి గారు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించగా, లక్ష్మణ్ డీఎస్పీ గారు, ఇన్స్పెక్టర్లు కిరణ్, రవి, చంద్రశేఖర్ గారు శిక్షణ ఏర్పాట్లలో కీలక పాత్ర పోషించారు. ఈ శిక్షణతో పోలీస్ అధికారులు డిజిటల్ ప్రపంచంలో అవగాహన పెంచుకొని, నూతనమైన దృష్టితో తమ బాధ్యతలను ముందుకు తీసుకెళ్లగలుగుతారు అనే నమ్మకాన్ని ఈ కార్యక్రమం కలిగించింది.



# జయశంకర్‌కు ఘన నివాళి

**ఎల్బీనగర్,ఆగస్టు 6(సమయం న్యూస్) :** తెలంగాణ ఉద్యమ జ్యోతి, ప్రత్యేక రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ గారి 91వ జయంతిని మన్సూరాబాద్ డివిజన్‌లోని సహారా ఎస్టేట్ 2వ గేట్ వద్ద ఆయన విగ్రహం ఎదుట ఘనంగా నిర్వహించాము. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీ జక్కిడి మల్లారెడ్డి రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీ పోచబోయిన జగదీష్ యాదవ్, శ్రీ టంగుటూరి నాగరాజు గార్లు పుష్పాంజలి ఘటించి, కేక్ కట్ చేసి జయశంకర్ సార్‌కు నివాళులు అర్పించారు.జయశంకర్ సార్ తమ జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అంకితం చేశారు. ప్రొఫెసర్‌గా, ఉద్యమకారుడిగా, సిద్ధాంతకర్తగా ఆయన చేసిన కృషి తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు తెలంగాణ ఆకాంక్షలను వ్యాప్తి చేసిన ఆయన త్యాగం, బ్రహ్మచర్య జీవనం మనందరికీ స్ఫూర్తిదాయకం

# ఢిల్లీకి శివంపేట్ మండల నాయకులు



**శివంపేట్ ఆగస్టు 6 ( సమయం న్యూస్ ) :** తెలంగాణ మెదక్ నర్సాపూర్ నియోజకవర్గం నుండి ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జంతర్ మంతర్ దగ్గర భారీ ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి మేమెంతో మాకు అంత నినాదంపై బీసీలు భారీ ఎత్తున తెలంగాణ నుండి ప్రతి ఒక్క నియోజకవర్గం నుండి బీసీలు బయలుదేరి ఢిల్లీలో బీసీ గర్జన నిర్వహించి ధర్నా చేయడం జరిగింది 50 సంవత్సరాల సుదీర్ఘ స్వతంత్ర పోరాటంలో ఆధిపత్య కులాలకు అంకితమైన తెలంగాణ.... ఇకనైనా మేలుకొని కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి న్యాయం చేయాలని ఢిల్లీ గడ్డపైన ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిట్కుల మైపాల్ రెడ్డి ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ శివంపేట్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్. శంభోని రాజకుమార్ గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బిసి ముద్దుబిడ్డలు తదితరులు పాల్గొన్నారు.....

# శాశ్వత ముంపు సమస్య పరిష్కారం కోసం ప్రణాళిక



**ఆగస్టు 6(సమయం న్యూస్) :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్, శ్రీపురం కాలనీ, హరిహరపురం, లుంబిని ఎలైట్స్, వినూత్న ఎన్క్లేవ్, గ్రీన్ సిటీ, స్వామి నారాయణ తదితర కాలనీలలో వర్షపు నీరు మరియు మురుగునీరు నిల్వవడంతో దుర్వాసన, దోమల బెడద పెరిగిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.కాలనీవాసుల సమస్యలను పరిష్కరించేందుకు జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారి ఆధ్వర్యంలో, అటవీ శాఖ ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించబడింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ %–%"బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌లోని ఏ కాలనీ కూడా ముంపు సమస్యకు గురికాకుండా శాశ్వత ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము. వీలైనంత త్వరలో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్, డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టి, జలమండలి మరియు జిహెచ్‌ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాము" అని తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎఫ్ ఆర్ ఓ కసనా నాయక్, జలమండలి డీజీఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, ఇంజనీరింగ్ ఏఈ గోపాలకృష్ణలతో పాటు వివిధ కాలనీల అధ్యక్షులు, ఆలయ చైర్మన్‌లు మరియు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ పరిసరాలు శుభ్రం

**సమయం వార్తకు స్పందన**



**రాయపోల్.ఆగస్టు 6:** మండల కేంద్రం రాయపోల్ లో ఓపెన్ జిమ్ ల చుట్టూ పచ్చిగడ్డి, పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరిగి పెరిగి ఓపెన్ జిమ్ నిర్వహణ లేక నీరసించి పోతున్నాయి. రూ.లక్షలు పోసి గాలికి వదిలేసి అని ప్రచురితమైన సమయం వార్త కథనానికి స్పందన లభించింది. బుధవారం రాయపోల్ ఎస్సై మానస, పంచాయతీ సెక్రటరీ శివకుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి ఓపెన్ జిమ్ చుట్టూ పచ్చిగడ్డి, పిచ్చి మొక్కలు, ముళ్లపోదలను తొలగించి ఓపెన్ చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. వార్త కథనానికి స్పందించి జిమ్ము పరిసర ప్రాంతాలను శుభ్రపరిచేలా చర్యలు చేపట్టిన ఎస్సై మానస, సెక్రెటరీ శివకుమార్ లకు యువకులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## బంగారు తెలంగాణలో గుంతల మాయమైన రోడ్లను మరమ్మత్తులు చేయని పాలకులు..

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 106 డివిజన్ గత బిఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల పాటు లింగంపల్లి అండర్పాస్ రైల్వే బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రభుత్వ, సాఫ్ట్వేర్, ప్రైవేట్ కంపెనీలకు వెళ్లే ఉద్యోగస్తులతో పాటు వ్యాపారవేత్తలు ఈ బ్రిడ్జి నుండి వెళుతుంటారు, గత కొన్ని రోజుల నుండి భారీ వర్షాలకు గంగారం నుండి లింగంపల్లి వరకు రోడ్లు గుంతం అల్లమనంగా మారిన స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ పట్టించుకున్న పాపాన పోలేదు వాహన యజమానులు వాపోతున్నారు, ప్రభుత్వం కోట్లాది రూపాయలు మరమ్మత్తుల కోసం మంజూరు చేసిన ఫలితం లేకపోయిందంటున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని రోడ్లమ్మతులు చేయించాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు

## బాలుడు మృతి ఘటనలో బాన్సువాడలో ప్రైవేటు ఆసుపత్రి అనుమతులు రద్దు



ఈ ఆసుపత్రిలో ఇటీవల ఓ బాలుడిని చేర్పించగా, చికిత్స అందించడంలో నిర్లక్ష్యం కారణంగా అతడు మృతి చెందాడు. ఈ ఘటనపై మూడు రోజుల క్రితం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆసుపత్రిలో విచారణ చేపట్టారు. విచారణలో రోగుల పట్ల బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్న విషయాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు సంబంధిత ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు అందజేశారు. తమ వైఖరికి బాధ్యత వహించకపోవడంతో మూడు రోజుల్లో ఆసుపత్రిని మూసివేయాలని నోటీసులో పేర్కొన్నట్లు ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి విద్య తెలిపారు.

## కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటాం: సింగపురం ఇందిరా



**సమయం న్యూస్ వరంగల్ రిపోర్టర్ :** ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని సింగపురం ఇందిరా గారు అన్నారు. స్టేషన్ ఘనపూర్ కు చెందిన రేండ్ల రాజు గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి సింగపురం ఇందిరా గారు వారి కుటుంబానికి ఫోన్ లో పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని కార్యకర్తలతో అందజేశారు. నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబాలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య గారు, మండల ఎంపీటీసీ ల మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ గారు, మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ గారు, తిరుమలనాథ స్వామి దేవస్థానం మాజీ వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య గారు, సింగపురం ప్రతిష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు




**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టం :** హనుమకొండ జిల్లా కార్యాలయంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్ గారు. ఈ సందర్భంగా శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ గారు, మరియు మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి గారు పాల్గొన్నారు.

## బాలసముద్రం బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం



**సమయం న్యూస్ వరంగల్ రిపోర్టర్లితేదీ :** ఈ రోజు హనుమకొండ జిల్లా కార్యాలయంలో స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత, ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పిచిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్ గారు మరియు హనుమకొండ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ గారు మరియు నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి గారు పాల్గొన్నారు.

# ఇందిర మహిళా శక్తి.. స్వయం ప్రతిపత్తి

- రుణాలు అందించి.. చేయూత ఇచ్చి..
- ఆర్థిక భరోసా కల్పిస్తున్న వనిత టీ స్టాల్
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్



**జనగాం ఆగస్టు06( సమయం న్యూస్).** కోటి మంది మహిళామణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు కలెక్టరెట్ ముందు...కళ్యాణి స్వయం సహాయక సంఘానికి చెందిన మంజుల అనే మహిళ 2 లక్షల ఋణం తో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు కలెక్టర్ స్వయం గా స్టవ్ వెలిగించి... పాలు పెట్టి...వ్యాపారం బాగా జరగాలని ఈ సందర్భంగా కోరారు అనంతరం డి ఆర్ డి ఏ పీడీ, LDM, మున్సిపల్ కమిషనర్, బ్యాంక్ అధికారులతో కలిసి కలెక్టర్ టీ తాగి...రుచికరంగా ఉందని...చాలా బాగుందని SHG మెంబర్ మంజుల ను కలెక్టర్ అభిన ందించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారన్నారు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఎందరో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని....మహిళలను విజయ వంతమైన వ్యవస్థాపకులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు ప్రతీ ఒక్క మహిళ ఎవరిపైన ఆధారపడకుండా... మహిళామణుల స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు ఇప్పటి వరకు ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ ద్వారా దాదాపు రోజు మూడు వేల రూపాయల ఆదాయాన్ని మహిళలు పొందుతున్నారన్నారు .వనిత టీ స్టాల్ లో కేవలం టి అమ్మకం ఒక్కటే కాదని... డిమాండ్ కు తగ్గట్టుగా చేతి ఉత్పత్తుల అమ్మకం, భోజనం, ప్రజలకు అవసరమైన వస్తువుల అమ్మకాలు కూడా ఉంటాయన్నారు ఈ కార్యక్రమం లో APD, డీపీఎం, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

### తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త సేవలను స్మరించుకున్న బాన్సువాడ ప్రజలు



తెలంగాణ రాష్ట్ర సాధనకు స్ఫూర్తి ప్రదాత, ఉద్యమానికి బోధనా మార్గదర్శకుడు అయిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బాన్సువాడ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన సేవలను తలుచుకుంటూ పలువురు నేతలు నివాళులు అర్పించారు.

**కార్యాలయాల స్థాయిలో నివాళులు:** సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రీమతి జ్యోతిర్మయి శెట్టి గారు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీహరి రాజు పాల్గొని పుష్పాంజలి ఘటించారు. బస్టాండ్ వద్ద ఉన్న జయశంకర్ విగ్రహానికి బాన్సువాడ మున్సిపల్ తొలి చైర్మన్ జంగం గంగాధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడకు చెందిన నాయకులు అంజిరెడ్డి, అజాజ్ గురు, వినయ్ కుమార్, విశ్వకర్మ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ సిబ్బంది, అధికారులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సబ్ కలెక్టర్ జ్యోతిర్మయి శెట్టి మాట్లాడుతూ "తెలంగాణ ఆత్మగౌరవం కోసం జీవితాంతం శ్రమించిన మహనీయుడు జయశంకర్ గారు. రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన ఆలోచనలే ఆదారంగా నిలిచాయి. యువత ఆయన సిద్ధాంతాలను తెలుసుకోవాలి." మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు గారు అభిప్రాయపడి 'విద్యా రంగం నుంచి ఉద్యమ రంగం వరకు ప్రొఫెసర్ జయశంకర్ గారి ప్రస్థానం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం. ప్రజల అభ్యున్నతికి ఆయన దారిచూపారు." మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్ గారు అన్నారు "తెలంగాణ కోసం కలగన్న గొప్ప నాయకుడు జయశంకర్ గారు. ఉద్యమానికి అంతః కరణం అయిన ఆయన సేవలు మరువలేనివి. ఉద్యమ ఉవ్వెత్తున సమ యంలో ప్రజల్లో నమ్మకం నింపిన నాయకుడు." నాయకులు అంజిరెడ్డి, అజాజ్ గురు, వినయ్ కుమార్, విశ్వ కర్మ ప్రతినిధులు పేర్కొంటూ "తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ గారి పాత్ర మరచిపోలేనిది. ఉద్యమ సమయంలో ఆయన చేసిన ప్రబోధన, వ్యాసాలు ప్రజలకు మార్గదర్శకంగా నిలిచాయి. ఆయన స్ఫూర్తితో సేవ చేయడమే నిజమైన నివాళి."



## అసెంబ్లీలో జయశంకర్ జయంతి

**హైదరాబాద్ ఆగస్టు06( సమ యము న్యూస్). :** తెలం గాణ రాష్ట్ర జాతిపిత, స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా చి త్ర పటానికి పూ లమాలలు వేసి నివాళులర్పించిన తె లంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మరియు లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశగా, శ్వాసగా యావజ్జీవతాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి స్వర్గీయ ఆచార్య జయశంకర్ గారు అని స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు ఈసందర్భంగా తెలిపారు.



## అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట) సభ్యుడిగా రవీందర్ రెడ్డి నియామకం



**రాయపోల్,ఆగస్టు 6:** తెలుగు భాషా సంస్కృతి పునరుజ్జీవనానికి ప్రతిరూపంగా నిలుస్తున్న అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట), ప్రపంచవ్యాప్తంగా తెలుగు సమాజాన్ని ఏకం చేసి, సాహిత్యం, విద్య, ఆరోగ్య, ఆర్థిక రంగాలలో అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నది. అమెరికా, కెనడా, భారతదేశం మరియు ఇతర దేశాల్లోని తెలుగు మూలాల విద్యార్థులు, శాస్త్రవేత్తలు, నిపుణులను కలిపి, తెలుగువారి మాతృభాషా మట్టిని ప్రపంచానికి చాటి చెప్పేలా నూతన దిశగా పయనిస్తోంది. ఆట కార్యవర్గ విస్తరణలో భాగంగా, సిద్దిపేట జిల్లా, రాయపోల్ మండల కేంద్రానికి చెందిన భాగన్నగారి రవీందర్ రెడ్డిని ఆట సభ్యులుగా నియమించినట్లు ఆట సాహిత్యం విభాగం అధ్యక్షులు నక్షత్రం వేణుగోపాల్ తెలిపారు. అనుభవం, బాధ్యత, మరియు భాషాపట్ల అపారమైన అవగాహనతో ఆయన ఈ బాధ్యత వరించిదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న డిసెంబర్ నెలలో తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో జరగబోయే "ఆటాడేస్" విభిన్న సాంస్కృతిక కార్యక్రమాల్లో సభ్యులుగా నియమితులైన రవీందర్ రెడ్డి సర్వాంగంగా పాలుపంచుకుంటారని తెలిపారు. అంతేకాక, హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం వేదికగా జరుగబోయే తెలుగు సాహిత్య మహాసభల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆట సభ్యులుగా ఎన్నికైన రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నాకు ఈ గౌరవభారాన్ని అప్పగించిన ఆట సాహిత్య విభాగం అధ్యక్షులు నక్షత్రం వేణుగోపాల్ కి, అలాగే బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడ్వైజరీ కమిటీ, స్టాండింగ్ కమిటీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే, అమెరికా, కెనడా, మరియు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య సాహిత్య, సాంస్కృతిక సమన్వయం నెలకొల్పేందుకు మరియు తెలుగు ప్రజల ఐక్యతకు తనవంత సేవలను అంకితంగా అందిస్తానన్నారు. తెలుగు భాష, సాహితీ, సంస్కృతి పరిరక్షణకై భాగస్వామిగా నిలుస్తానంటూ తన దృఢ సంకల్పాన్ని తెలియజేశారు.

# విద్య,ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.



**రాయపోల్,ఆగస్టు6:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పించాలని సిద్ధిపేట జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధం శశికాంత్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టి పి సి సి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ల పిలుపుమేరకు బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,చిట్కాల మైపాల్ రెడ్డి లతో కలిసి ధర్నాలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శశికాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించేందుకు పార్లమెంటులో వాయిదా తీర్మానం ఇవ్వాలని తెలిపారు. విద్య,ఉద్యోగాలు,స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చేరు, ఆగస్టు 6, సమయం న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు మండల పరిధిలోని లకుడారం గ్రామంలో 3.76 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో తెలంగాణ వీరభద్రియ కుల సంఘం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో, పలు పరిశ్రమల సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ప్రజా అవసరాల మేరకు నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, విద్యుత్ శాఖ ఏడి తులసీరామ్, దశరథ రెడ్డి, శ్రీనివాస్, మిరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు

## వెంకట్రావు పేట లో తల్లిపాల వారోత్సవాలు.

### పుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టించాలి.



తొగుట ఆగస్టు 6( సమయం న్యూస్) :మండలంలోని వెంకట్రావుపేటలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా 2వ అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్వాడీ సూపర్వైజర్ అమంతుల్ మాట్లాడుతూ పుట్టిన గంటలో వచ్చే తల్లిపాలను ముర్రుపాలు అంటారని అవి పిల్లల రోగనిరోధక శక్తికి చాలా ఉపయోగపడతాయని తప్పకుండా తాగించాలని తెలియజేశారు తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమని ప్రతి తల్లి ఆరు నెలల వరకు పిల్లలకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత అదనపు అనుబంధ ఆహారం అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ స్వప్న , వాణి, జ్యోతి మరియు ఆశ కార్యకర్తలు, తల్లులు, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ.



**రాయపోల్,ఆగస్టు6:** రాయపోల్ మండలం బేగంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ మద్ద ప్రవీణ్ తల్లి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి యాదగిరి, నాయకులు రాజిరెడ్డి, దయాకర్, నర్సింలు, రామచంద్ర,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ.

- పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి..
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు..
- యూరియాను మోతాదులో వాడుకోవాలి..
- ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి..
- జిల్లా కలెక్టర్ హైమావతి..
- రాయపోల్ మండల కేంద్రంలో పర్యటన, ఆకస్మిక తనిఖీలు.



**రాయపోల్,ఆగస్టు6 :** అధికారులు సమయపాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓ పి రిజిస్టర్, విసిట్ రిజిస్టర్ వెరిఫై చేశారు. డాక్టర్ దుబ్బాక లో మీటింగ్ వెళ్లారని సిబ్బంది తెలపగా స్థానిక అధికారులతో మాట్లాడి నిజనిర్ధారణ చేశారు. ల్యాబ్ సిబ్బందితో శాంపిల్స్ టి-హబ్ కి పంపిస్తున్నారా అని అడిగి రాండమ్ టెస్ట్ లు చేస్తున్నారని ఆరా తీశారు. ర్యాపిడ్ టెస్టులు తప్పనిసరిగా పీహెచ్ సి లో చెయ్యాలని ల్యాబ్ టెక్నీషియన్ ను ఆదేశించారు. రిజిస్టర్ మెయింటెన్ లో పలు సూచనలు చేశారు. విధులు సక్రమంగా నిర్వర్తించాలని,రోగులకు వైద్య సేవల విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

మండల కేంద్రంలో నీ తహసిల్దార్ కార్యాలయం లో రెవెన్యూ సదస్సుల డిస్పోసల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పెండింగ్ అప్లికేషన్లు త్వరగా పూర్తిచేయాలని తహసీల్దార్ నీ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండలం లో 393 ఇండ్లు మంజూరు

కాగా 225 గ్రౌండింగ్ అయ్యాయని ఏంపిడిఓ కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మొదలు పెట్టని వారికి ఇంటి నిర్మాణం మొదలు పెట్టే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. %ూహీ౯% యాప్ లో రోజు వారిగా టార్గెట్ పెట్టుకుని అప్లోడ్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ డి ఈ పర్యవేక్షణ పెండింగ్ ఉందా, పేమెంట్ లు వస్తున్నాయని ఆరా తియ్యగా బ్యాంక్ అకౌంట్ సాంకేతిక సమస్యలు ఉంటే ఈ-కేవైసి చేయించుకోవాలని సూచించారు. మండల కేంద్రం లో బొడ్డు సంతోష ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి చెయ్యాలని సూచించారు. వనమహోత్సవం టార్గెట్ ను వంద శాతం పూర్తి చెయ్యాలని ఎం పి డి ఓ ను ఆదేశించారు.మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంన్నీ కలెక్టర్ ఆకస్మిక సందర్శించారు.సేల్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతుకి భూమి ప్రకారమే ఎరువులు అందజేయాలని తెలిపారు. రైతులకు ఎరువులు అదికంగా వాడకూడదని దాని వల్ల ఆరోగ్యం పాడవుతుందనీ తెలిపారు.

కలెక్టర్ వెంట తహసిల్దార్ కృష్ణ మోహన్,ఎంపిడిఓ బాలయ్య, ఎంపిఓ శ్రీనివాస్. ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నరేష్,ఆర్ఐ రాజమల్లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్







## జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్

హైదరాబాద్, ఆగస్ట్ 06,( సమయం న్యూస్). : జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర సాధనకు అంకితం చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ అని జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు .బుధవారం ఆచార్య జయశంకర్ జయంతి నీ పురస్కరించుకుని జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, అధికారులుపూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఆచార్య జయశంకర్ సేవలను గుర్తు చేసుకున్నారు.ఆచార్య జయశంకర్ ప్రొఫెసర్ గా విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూనేతన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధ న కోసం పూర్తిగా అంకితం చేశారనీజీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు. వారి సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు అసలైన నివాళి అని కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ లు ,రఘు ప్రసాద్, గీతా రాధిక, వేణు గోపాల్, CE రత్నాకర్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి మహమ్మద్ ముర్తుజా, పిఆర్ఓ యం దశరథం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు సైనిక పాఠశాల అవసరమే కాని, యత్నమే లేదు!







తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దశాబ్ద కాలానికీ, విద్యా అభివృద్ధి వైపు రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందనేది ఎంతవరకు వాస్తవమో, కొన్ని కీలక అంశాల్లో రాష్ట్ర పాలక వ్యవస్థ విఫలమవుతోంది. వాటిలో సైనిక పాఠశాల స్థాపన ఒక ముఖ్యమైన అంశం.

భారతదేశ వ్యాప్తంగా 33 సైనిక పాఠశాలలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో 3, బీహార్, మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో రెండేసి పాఠశాలలు ఉండగా, మరికొన్ని రాష్ట్రాల్లో కనీసం ఒక్కో పాఠశాల ఉన్నా౦ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇప్పటికీ ఏ సైనిక పాఠశాలా లేదు.

### సైనిక పాఠశాలలు ఎందుకు అవసరం?

సైనిక పాఠశాలలు విద్యార్థులకు చిన్ననాటి నుంచే శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను బోధిస్తూ, భవిష్యత్తులో దేశానికి సేవ చేసే నాయుక్య శక్తులను అభివృద్ధి చేస్తాయి. ఇది కేవలం చదువు మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి మార్గం.

అలాంటి బడులు రాష్ట్రంలో ఉండకపోవడం వల్ల ప్రతియేటా తెలంగాణ విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లోని సైనిక పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ అక్కడ కేవలం 33% సీట్లు మాత్రమే నాన్ లోకల్ విద్యార్థులకే కేటాయిస్తారు. 67% స్థానికులకే ప్రత్యేకం.

ఈ పరిస్థితుల్లో, తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగక తప్పదు.

### రాజకీయ నాయకుల దౌర్భాగ్యమైన మౌనం

తెలంగాణలో ప్రభుత్వాలు మారినా ౦ ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా విన్నవించిన దాఖలాలు కనిపించటం లేదు. కేంద్ర మంత్రులుగా పనిచేస్తున్న తెలంగాణ నేతలు ఈ అంశాన్ని పట్టించుకోకపోవడం, ఎంపీలు పార్లమెంటులో ఈ అంశాన్ని ఒక్కసారైనా లేవనెత్తకపోవడం బాధాకరం.

రాష్ట్రానికి అవసరమైన స్థలం, వసతులు ఉండగా... ఎందుకు ఇంతవరకూ ఈ బడిని సాధించలేకపోయాం అన్నది రాష్ట్ర పాలక వ్యవస్థపై నిలబెట్టాల్సిన తీవ్రమైన ప్రశ్న.ఈ అంశంపై తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర యువజన కార్యదర్శి పుట్ట భాస్కర్ స్పందిస్తూ – "తెలంగాణ విద్యార్థులకు ఇది ఒక హక్కు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం కలిసి తక్షణమే తెలంగాణలో సైనిక పాఠశాల స్థాపనకు కార్యాచరణ రూపొందించాలి. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశల కోసం ఇదొక న్యాయ పోరాటం కావాలి," అని పేర్కొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం తక్షణమే ఆమోదించాలి

- మనువాద విధానాల్లో భాగంగానే బీసీల పట్ల బిజెపి వివక్షత
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్
- చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసిన పార్టీ కార్యకర్తలు




**సమయం న్యూస్ వరంగల్ రిపోర్టర్.** బిజెపి మనువాద విధానాల్లో భాగంగానే బీసీ రిజర్వేషన్ల చట్టంకు కేంద్రం మోకలడ్డుతున్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. బీసీలపై ఎంత మాత్రం ప్రేమ ఉన్న తక్షణమే తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లుకు తక్షణమే పార్లమెంటులో ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఈరోజు ఎం సి పి ఐ (యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల పట్ల బిజెపి మోడీ కేంద్ర ప్రభుత్వ వైఖరిన నిరసిస్తూ వరంగల్ చౌరస్తాలో ఆందోళన చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈపార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించకుండా అణచివేస్తూ దోచుకుంటున్నారని అందుకు బిజెపి పాలకులు అన్ని విధాల ప్రయత్నిస్తున్నదని మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నదని ఈ క్రమంలో జనాభాలో ఐదు ఆరు శాతం లేని అగ్రవర్ణ కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి 50% పైగా ఉన్న బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని తీసుకురావడానికి అనేక అడ్డంకులు కల్పిస్తూ బీసీలకు తీరని అన్యాయాన్ని చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా చాలా వెనుకబడిపో తున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం పొంద లేకపోతున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనువిప్పు కలిగి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానించిన కేంద్ర ప్రభుత్వం కుంటి షాపులతో ఆమోదించకుండా రాజకీయ లబ్ధి కోసం దొంగ దొంగ అన్న చందంగా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆరోపించారు. బీసీలకు అన్ని రంగాల్లో జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటిస్తే అభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలపై వివక్షతను విడనాడి కుంటి సాకులు చెప్పకుండా తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం అమలయ్యే విధంగా తక్షణమే పార్లమెంట్లో ఆమోదించాలని లేకపోతే బీసీలంతా రాజకీయాలకు అతీతంగా బిజెపి మోడీ పాలనకు తగిన విధమైన గుణపాటాన్ని చెప్పక తప్పదని హెచ్చ రించారు. పార్టీ సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా నగర కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి మాలోతు ప్రత్యూష ఎగ్గని మల్లికార్జున్ బిఎల్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఐతం నాగేష్ పార్టీ నగర నాయకులు పరిమళ గోవర్ధన్ రాజు మహమ్మద్ మహబూబ్ పాషా మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య గణిపాక ఓదేలు హైమద్ రాయినేని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

## నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో వేడుకలు



**పటాన్ చేరు, ఆగస్టు 6, సమయం న్యూస్** :సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భారతి నగర్ డివిజన్ బోర్డు కార్యాలయంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్పొరేటర్స్ హిందూ ఆదర్శ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా ఉద్యమ స్ఫూర్తి ప్రతీకగా గుర్తింపు పొందిన కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతిని జరుపుకోవాలని ఎంతో ఆనందంగా ఉందని అన్నారు జయశంకర్ సేవలు తెలంగాణ ఉద్యమానికి అందించిన ప్రేరణ ఎంతో గొప్పదని వారి చూపిన బాటలోనే నడిచి తెలంగాణ సాధించుకున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదిరెడ్డి నారాయణరెడ్డి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుమ్మడిదలలో వేడుకలు



మండల కేంద్రమైన గుమ్మడిదలలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాంతం పోరాడిన మహానేత ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయమైనవని, ఆయన చూపిన మార్గమే ఈరోజు మనకు తెలంగాణ ఇచ్చిందని అన్నారు. ఆయన ఆలోచనలే తెలంగాణ ఉద్యమానికి బీజం వేశాయని ప్రతితరం ఆయన త్యాగాలను గుర్తించుకొని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద భాస్కర్ రెడ్డి, మొగులయ్య, సదానంద రెడ్డి, సత్యనారాయణ, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్ అభిలాష అభినవ్.





**నిర్మల్ ఆగస్టు6( సమయం న్యూస్). :** నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా పనులు పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణాన్ని వేగంగా, నాణ్యంగా పూర్తి చేసుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఇసుక సహా ఇతర నిర్మాణ ముడి సరుకుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఏఈ, అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




## ఎస్సై మానస.

**రాయపోల్** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు యువతీ యువకులు అప్రమత్తంగా ఉండాలని రాయపోలు ఎస్సై మానస అన్నారు. బుధవారం రాయపోలు మండలం రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాలు ఇవిటీజింగ్ గుడ్ టచ్ సైబర్ నేరాలు సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాల గురించి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి గజ్వేల్ షీ టీమ్స్ బృందంతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మానస, మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి,ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో, షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దని సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.

మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్యమన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు.ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని, పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఎవరైనా మహిళలను పిల్లలను హేళన చేసిన అసభ్యంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాజగోపాల్ రెడ్డి,మరియు అధ్యాపకులుగజ్వేల్ షీటీమ్ బృందం మహేందర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్, మహేష్ రామచంద్రారెడ్డి అనిల్ కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుల్ శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి...

## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే. ఢిల్లీ జంతర్ ముంతర్ వద్ద భారీ ధర్నా...






**శేరిలింగంపల్లి ఆగస్ట్ 6 సమయం న్యూస్.:**అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ నేడు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద చేపట్టిన ధర్నాకు హాజరైన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో బీసీలకు సంబంధించిన నాయకులు పాల్గొనడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నుండి ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి. పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంఘాల నాయకులు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## మండల రెవెన్యూ అధికారి దేవదాసు



**పటాన్ చేరు (జిన్నారం),ఆగస్టు 6, సమయం న్యూస్** :ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిన్నారం మండల రెవెన్యూ అధికారి దేవదాసు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గడ్డపోతారం మునిసిపాలిటీ పరిధిలోగల ఖాజీపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 208లో గల భూమిని గతంలో కొంత మంది కబ్జాదారులు కబ్జా చేయడం జరిగింది. కబ్జా దారులపై కేసులు నమోదు చేసి భూమిని మండల రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి దేవదాసు మాట్లాడుతూ అక్రమార్కులనుంచి స్వాధీనం చేసుకున్న భూమిలో సూచిక బోర్డును ఏర్పాటు చేశామని తెలిపారు. ఇకముందు మండల పరిధిలోని ఏ ప్రభుత్వ భూమిలోనైనా ఏలాంటి నిర్మాణాలు చేపట్టిన, ఎవరైనా ఆక్రమించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ భూమి ఎక్కడ ఉన్నా గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ , రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి, తలసాని, మల్లారెడ్డిలను నమ్మలేకపోతున్న కేసీఆర్ !



**హైదరాబాద్ ఆగస్టు 6 సమయం న్యూస్.:** బిఆర్ఎస్ సీనియర్ నేతలు ముఖ్యంగా తెలంగాణ ఏర్పాటు తర్వాత టీడీపీ నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చిన సీనియర్ నేతలను కేసీఆర్ దూరంగా ఉంచుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పోచారం వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. తలసాని, ఎర్రబెల్లి, మల్లారెడ్డి పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా కనిపించడం లేదు. ఎర్రబెల్లి అసలు హైదరాబాద్ కూడా రావడం లేదు. పాలకుర్తికే పరిమితమవుతున్నారు.కేసీఆర్ ఇటీవలి కాలంలో చాలా మంది ముఖ్యనేతలతో సమావేశం అవుతున్నారు. ఆ ముఖ్య నేతల్లో తలసాని, ఎర్రబెల్లి, మల్లారెడ్డి కనిపించడం లేదు. తలసాని ఎన్నికల్లో పోటీకి కూడా నిరాకరించారు. ఇప్పుడు గొర్రెల స్కాం బయటకు రావడంతో పూర్తిగా సైలెంటుగా ఉండిపోతున్నారు. కాళేశ్వరం విషయంలో కనీసం ఖండన ప్రకటనలు కూడా చేయడం లేదు. ఇక ఎర్రబెల్లి దూరంగా ఉండి.. కేసీఆర్ ను టచ్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. ఆయన కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నారని ఇప్పటికే చాలా సార్లు ప్రచారం జరుగింది. కానీ అంత గట్టిగా ఖండించలేకపోతున్నారు.ఇక మల్లారెడ్డిని కూడా కేసీఆర్ ఇప్పుడు దూరం పెడుతున్నారు. గతంలో ముఖ్యనేతల సమావేశం అంటే.. మల్లారెడ్డి పేరు ముందుగా కనిపించేది. ఇటీవల కేసీఆర్ యశోదా ఆస్పత్రిలో ఉంటే మల్లారెడ్డి పరామర్శించడానికి వెళ్లారు. కానీ అప్పుడే ముఖ్యనేతలతో కేసీఆర్ ఆస్పత్రిలో సమావేశం అయ్యారు. కానీ ఆ సమావేశానికి ఉండాలని మల్లారెడ్డిని బీఆర్ఎస్ నేతలు కోరలేదు.ప్రస్తుతం వారు తమ పార్టీలో చేరిన విధానాన్ని గుర్తు చేసుకున్న కేసీఆర్.. ఇప్పుడు అధికార పార్టీ కూడా అలాగే చేస్తే.. తమ విషయాలన్నీ బయటకు తెలుస్తాయన్న కారణంగానే వారిని దూరం పెడుతున్నారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# తల్లిపాలతో రోగ నిరోధక శక్తి

## పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ఆగస్టు06( సమయం న్యూస్).:** తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని.. పుట్టిన శిశువుకు తప్పనిసరిగా గంటలోపు ముర్రుపాలు తాగించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్మెడ వైద్య కళాశాల విద్యార్థులు తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు, గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణులు, తల్లులను ఉద్దేశించి మాట్లాడారు. శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏ స్కానింగ్ ఎప్పుడు చేస్తారో, ఏ వ్యాక్సిన్ ఎప్పుడు ఇస్తారో అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. శిశువుకు తప్పనిసరిగా ఏడాది పాటు పాలు ఇవ్వాలని తల్లులకు సూచించారు. మూఢనమ్మకాలకు దూరం ఉండి వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్ఎంవో నవీన, సనా, సిడిపిఓ సబిత తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలు వాడేటప్పుడు అప్రమత్తత అవసరం

## సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## ఎస్ బి ఐ ఆర్ఎం పవన్ కుమార్ రెడ్డి



పటాన్ చేరు (గుమ్మడిదల), ఆగస్టు 6, సమయం న్యూస్ :బ్యాంకింగ్ సేవలు వాడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ పవన్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోనికానుకుంట గ్రామంలో ఎస్ బి ఐ సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకునేటప్పుడు అప్రమత్తత అవసరమని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని ప్రజలను హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలైన ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (పీఎం జేజెబీవై), ప్రధాన్ మంత్రి సురక్షా భీమా యోజన (పీఎంఎస్బీవై), అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) లాంటి పథకాలను రైతులు, గ్రామీణ ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ పథకాలు సాధారణ ప్రజలకు భవిష్యత్తు భద్రత కల్పిస్తాయని వివరించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు పలు మార్గాల్లో ఖాతాదారులను మోసం చేస్తూ వారి అకౌంట్ల నుంచి డబ్బులు దోచుకుంటున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఓటీపీలు, పాస్వర్డులు, ఖాతా నెంబర్లు వంటి సమాచారం ఎవరికీ చెప్పకూడదని ఆయన స్పష్టం చేశారు. బ్యాంక్ పేరు చెప్పి ఫోన్ చేసే మోసగాళ్ల మాటలు నమ్మవద్దు. ఎలాంటి డౌట్స్ ఉన్నా నేరుగా మీ బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించాలి అని సూచించారు. డిజిటల్ లావాదేవీలలో ప్రజలు అప్రమత్తత పాటించకపోతే సైబర్ నేరగాళ్లకు బలవుతారన్నారు. ప్రతి ఒక్కరూ మోసాలను గుర్తించగలిగేలా అవగాహన పెంచుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐ మేనేజర్ రామచందర్, గుమ్మడిదల ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీదేవి, సీ ఎస్ పీ పాయింట్ నిర్వాహకులు అబ్దుల్ సత్తార్, శ్రీకాంత్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణలో గుంతల మాయమైన రోడ్లను మరమ్మత్తులు చేయని పాలకులు.





**శేరిలింగంపల్లి ఆగస్టు 6 సమయం న్యూస్. :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 106 డివిజన్ గత బిఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల పాటు లింగంపల్లి అండర్పాస్ రైల్వే బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రభుత్వ, సాఫ్ట్వేర్, ప్రైవేట్ కంపెనీలకు వెళ్లే ఉద్యోగస్తులతో పాటు వ్యాపారవేత్తలు ఈ బ్రిడ్జి నుండి వెళుతుంటారు, గత కొన్ని రోజుల నుండి భారీ వర్షాలకు గంగారం నుండి లింగంపల్లి వరకు రోడ్లు గుంతం అల్లమనంగా మారిన స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ పట్టించుకున్న పాపాన పోలేదు వాహన యజమానులు వాపోతున్నారు, ప్రభుత్వం కోట్లాది రూపాయలు మరమ్మత్తుల కోసం మంజూరు చేసిన ఫలితం లేకపోయిందంటున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని రోడ్లమ్మతులు చేయించాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది.

## ● జిల్లా కలెక్టర్ ను అభినందించిన హౌసింగ్ ఎం డి గౌతం.





కామారెడ్డి,ఆగస్టు6( సమయం న్యూస్) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిలో రాష్ట్రస్థాయిలో కామారెడ్డి జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మరియు జిల్లా అధికార యంత్రంగాన్ని అభినందించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రటరీ మరియు ఎండి వీపీ గౌతమ్. బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతం బిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామంను హౌసింగ్ అధికారులతో మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి జిల్లాలోని బిక్నూరు మండలకేంద్రంలో ఫిల్టర్ రూప్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను మరియు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను, దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపు అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని, దశలవారీగా నిర్మాణం జరిగిన కొద్దీ బిల్లులు వెంటనే లబ్ధిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని, ఇందిరమ్మ లబ్ధిదారులచే ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం మరియు ఇతర మెటీరియల్, బిల్లుల చెల్లింపులలో ఎక్కడ సమస్య రాకుండా క్లస్టర్ వారిగా అధికారులను నియమించి అధికారులతో సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు మరియు ఇండ్ల నిర్మాణంలో పాలుపంచుకుంటున్న అన్ని స్థాయిల అధికారులకు అభినందనలు తెలిపారు. బిక్నూర్ మండల కేంద్రంలో ఫిల్టర్ రూప్ పద్ధతిలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ హౌసును చూడడం జరిగిందని, మామూలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కంటే ఈ పద్ధతిలో నిర్మించుకోవడం వలన నిర్మాణ వ్యయం తగ్గడమే కాకుండా ఇల్లు వేసవి కాలంలో చల్లగా మరియు శీతాకాలంలో వెచ్చగా ఉంటుందని లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, మేస్త్రిలను తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో చూపించాలన్నారు. ఇసుక అనేది ప్రభుత్వ ఆస్తి అని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు ఇసుక సరఫరా చేసిన అది చట్ట విరుద్ధం అని అలాంటి వారిపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇలాంటి సమస్య ఇసుక రాకుండా హౌసింగ్ అధికారులు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక రవాణా కొరకు ట్రాక్టర్లకు, లేబర్స్ లబ్ధిదారులు చార్జీలు చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎక్కువ వారం లబ్ధిదారుల పైన పడకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ కంకర, రాడ్లు, సిమెంటు, ఇటుకలు సరఫరా అయ్యేలా చూడాలని, మేస్త్రీలు అధిక మొత్తంలో నిర్మాణ చార్జీలు తీసుకోకుండా చూడాలని అన్నారు. హౌసింగ్ ఇంజనీర్లు ప్రతిరోజు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి లబ్ధిదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ నాణ్యతగా ఇల్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. వారం వారం లబ్ధిదారులకు బిల్లును చెల్లించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మట్టి గట్టిగా ఉంటుందని అన్ని ప్రాంతాలలో నిర్మాణానికి పిల్లర్స్ అవసరం లేవని అన్నారు. ప్లింత్ భీమ్ మాత్రమే వేసుకోవాలి తప్ప కాలమ్స్ మరియు పిల్లర్స్ వేసుకోవాలని లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అనర్హులు ఎంపిక అయితే వారు ఏ స్థాయిలో ఇల్లు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆపివేసి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

అలాగే పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా12090 లక్ష్యంతో 11883 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 5721 ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు 2182 ఇండ్లు బేస్మెంట్ లెవల్ వరకు, 66 ఇండ్లు రూప్ లెవల్ వరకు నిర్మాణం పూర్తికాగా 1 ఇల్లు నిర్మాణం పూర్తయింది. 2111 ఇండ్లకు నిర్మాణ దశను బట్టి బిల్లులు చెల్లించడం జరిగింది. 431 మంది నిరుపేద లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకునేందుకు ఐకెపి మహిళా సంఘాల ద్వారా లింకేజీ రుణం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో వీణ, హౌసింగ్ డిఇ సుభాష్, ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలలో ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

## మారు మోగిన నినాదాలు

## బేరి రామ్ చందర్ యాదవ్.



శేరిలింగంపల్లి ఆగస్టు 6 సమయం న్యూస్. : వాడవాడల్లో తెలంగాణ జాతిపిత దైవ సమానులైన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నివాళులర్పించారు,తెలంగాణ ఉద్యమ నేత మహాత్మ ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలలో తెలంగాణ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆహ్వానం మేరకు ఆయన జయంతి వేడుకలలో పాల్గొని జయశంకర్ సార్ ను వేనోళ్ల జ్ఞాపకం చేసుకున్నారు. జయశంకర్ సార్ జయంతినీ పురస్కరించుకొని పూలదండలతో అలంకరించి కొబ్బరికాయలు కొడుతూ జయశంకర్ అమర్ హై జయశంకర్ సార్ అమర్ హై జై శంకర్ సార్ ఆశయాలను సాధిద్దాం అనే నినాదాలతో జయంతి వేడుకలు జరుపుకున్నారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను సాధిద్దాం బీసీలకు రాజ్యాధికారమే ముఖ్యమని సామాజిక న్యాయమే జయశంకర్ సార్ ఆశయమని ఎన్నోసార్లు సార్ చెప్పడం జరిగిందని. జయశంకర్ సార్ ఆశీస్సులు ఉన్నందున తప్పకుండా సామాజిక న్యాయం సాధిస్తామని తెలియజేస్తున్నామన్నారు. సామాన్యులకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వాళ్లకు కూడా విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం అన్ని విధాల సహాయం జరిగేలా ఈ ప్రజాస్వామ్యంలో సాధ్యమే బహుజన రాజ్యం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ అందరూ ఏకమై మన ఓట్లు మనం వేసుకుంటే ఎంపీ నుండి వార్డు మెంబర్ వరకు అందరూ గెలుపొందాలని, ఈ అగ్రవర్ణాల వాళ్ళు మనల్ని తొక్కిపెడుతున్నారని ప్రత్యేకమైన ట్రిక్స్ ప్లే చేసి మనల్ని వాడుకునీ ఆడుకొని విసిరేస్తున్నారని బీసీ సోదర సోదరీమణులారా అమ్ముడుపోకండని పదవుల కోసం పైసల కోసం చాలామంది బీసీలు అమ్ముడు పోవడం వల్ల మనం ఏకం కాలేకపోతున్నామని. ఐకమత్యం లేక అగ్రవర్ణాల ఎంగిలి మెతుకుల కోసం, వారి డబ్బులు పదవుల కోసం వాళ్ళ కాళ్ళ వేళ బడి వాళ్ల చుట్టే తిరగడం జరుగుతుందని సమయం ఆసన్నమైందన్నారు, తిరగబడతాం ఉద్యమం చేద్దాం.పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మన సత్తా ఏమిటో సర్పంచ్ ఎలక్షన్స్ వార్డ్ మెంబర్ నుండి సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి జడ్పీ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అన్ని మనమే గెలుచుకుంటాం చైతన్యం వచ్చింది కానీ ఏకం కావడం ఐకమత్యంతో గెలవడం ఒకటే ఉంది. తెలంగాణ స్ఫూర్తిదాత జయశంకర్ సార్ ఆశీస్సులతో తప్పక సాధిస్తామని నమ్మకంతో బీసీల అందరి ఏకం కావాలని మన ఓటు మనం వేసుకోవాలని అన్ని విధాల మన సమస్యలకు మాస్టర్ కు అయిన అధికారాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిన్న కుగ్రామమైన అక్కన్నపేట ఆత్మకూరు మండలం వరంగల్ లో1934లో జన్మించినారని. తెలంగాణ దైవ సమానులు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చదువుకొని అంచెలంచెలుగా ఎదిగి వరంగల్ కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా వైస్ ఛాన్సలర్గా అనేక పదవులను పొంది తెలంగాణ కోసం ఆయన చేసిన సేవలు అమోఘం ప్రొఫెసర్ జయశంకర్ సార్ కెసిఆర్ ,

కొండ లక్ష్మణ్, బాపూజీ, ఎందరో మహనీయులను ఏకం చేసి ఉస్మానియా యూనివర్సిటీ గచ్చిబౌలి కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులను ఏకం చేసి పోరాటపటిమతో తెలంగాణ మార్గం ఏర్పాటు చేశారు తెలంగాణ సాధించిందన్నారు,

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా సోనాల మండలం కోటకే గ్రామంలో కోళ్ల ఫారం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

**ఆదిలాబాద్ ఆగస్టు06( సమయం న్యూస్).:** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా, కోటకే గ్రామంలో నిర్మించిన కోళ్ల ఫారాన్ని జిల్లా కలెక్టర్ బుదవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు , గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరిచేందుకు రూపొందించబడిందని కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధిని పొందేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని. అన్నారు.



ప్రభుత్వ సహకారంతో నూతన ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయిని అన్నారు. ఈ కోళ్ల ఫారం ద్వారా మహిళా స్వయం సహాయ సంఘాలకు ఉపాధి అవకాశాలు లభించడమే కాక, గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార భద్రతకు కూడా తోడ్పాటవుతుందన్నారు ఈ కార్యక్రమంలో drdo రవిందర్, తదితరులు పాల్గొన్నారు

# సిరాజ్ కెరీర్‌లో ఆల్‌టైమ్ బెస్ట్

## ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల




టీమ్ఇండియా స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ టెస్టు ర్యాకింగ్స్‌లో సత్తా చాటాడు. రీసెంట్‌గా ఇంగ్లాండ్ పర్యటనలో అదిరే ప్రదర్శన చేసిన సిరాజ్, ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం 674 రేటింగ్ పాయింట్స్‌తో 15వ స్థానానికి దూసుకొచ్చాడు. కాగా, సిరాజ్ కెరీర్‌లో అతడికి ఇదే అత్యుత్తమ ర్యాంకు కావడం విశేషం. ఇదే ఏడాది జనవరిలో సిరాజ్ ర్యాంకింగ్స్‌లో 16వ స్థానం దక్కించుకున్నాడు. మరోవైపు, ఇంకో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంగ్లాండ్ టూర్‌లో 14 వికెట్లు పడగొట్టిన ప్రసిద్ధ్ ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం ప్రసిద్ధ్ 368 రేటింగ్స్‌లో 59వ ప్లేస్‌లో ఉన్నాడు. ప్రసిద్ధ్‌కు కూడా ఇదే కెరీర్ అత్యుతమ ర్యాంక్. కాగా, టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఎప్పటిలాగే తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 889 రేటింగ్స్‌తో బుమ్రా టాప్‌లోనే కొనసాగుతున్నాడు. కాగా, టాప్ 10లో భారత్ నుంచి బుమ్రా ఒక్కడే ఉన్నాడు.కాగా, సిరాజ్ ఇంగ్లాండ్ పర్యటనలో ఐదో టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఒత్తిడిగా ఉన్న మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు (4 తొలి ఇన్నింగ్స్, 5 రెండో ఇన్నింగ్స్) దక్కించుకొని ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఇక ఈ సిరీస్?లో ఓవరాల్‌గా 23 వికెట్లు నేలకూల్చాడు. అంతేకాకుండా ఎలాంటి వర్క్ లోడ్ లేకుండా సిరాజ్ ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడాడు. ఇరుజట్లలో పూర్తి స్థాయిలో ఐదు మ్యాచ్‌లు ఆడిన ఏకైక బౌలర్ సిరాజే కావడం విశేషం.ఇక బ్యాటింగ్ విభాగంలోకి యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 792 రేటింగ్ పాయింట్లతో జైస్వాల్ టాప్-5లోకి చేరుకున్నాడు. ప్రస్తుతం అతుడ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే రిషభ్ పంత్ (768 రేటింగ్స్) 8వ స్థానంలో, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (725 రేటింగ్స్) 13వ ప్లేస్?సో కొనసాగుతున్నాడు. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్ పదిలం చేసుకున్నాడు. 908 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆల్?రౌండర్ల లిస్ట్‌లో టాప్‌లోనే కొనసాగుతున్నాడు. 405 రేటింగ్స్‌తో జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్‌లో జడేజా అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్‌లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్?లో 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ లిస్ట్‌లో జడ్డూ తర్వాత మెహదీ హసన్ (305 రేటింగ్స్), బెన్ స్టోక్స్ (295 రేటింగ్స్), వియాన్ మల్డార్ (284 రేటింగ్స్), ప్యాట్ కమిన్స్ (270 రేటింగ్స్) వం-సగా ఉన్నారు.

## మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం

ఇంగ్లండ్ పర్యటనను ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం లభించింది. బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న సిరాజ్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారీ ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్న అభిమానులు.. సిరాజ్ భాయ్ సిరాజ్ భాయ్ అని గట్టిగా అరుస్తూ వెల్‌కమ్ చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్.. 185.3 ఓవర్లు వేసి 23 వికెట్లతో సత్తా చాటాడు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఆఖరి పోరులో మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించాడు.374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులే అవసరమవ్వగా.. సిరాజ్ సంచలన ప్రదర్శనతో జెమీ స్మిత్, జెమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్‌లను పెవిలియన్ చేర్చాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనతోనే ఐసీసీ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు. మహమ్మద్ సిరాజ్‌కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే యోచనలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఉంది. ఈ విషయాన్ని హెచ్‌సీఏ ప్రతినిధులు మీడియాకు తెలిపారు. 'మేం ఇంకా సిరాజ్‌తో మాట్లాడలేదు. కానీ మేం అతని కోసం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం. అతను మరికొద్ది రోజులు హైదరాబాద్‌లోనే ఉండే అవకాశం ఉంది. ఇంగ్లండ్ పర్యటనలో దేశం తరపున మెరుగైన ప్రదర్శన చేయడం మా అందరికీ గర్వకారణం'అని హెచ్‌సీఏ ప్రతనిధులు తెలిపారు.

## ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌కు వాషింగ్టన్ సుందర్ ఎంపిక




ఇంగ్లాండ్ పర్యటనను టీమ్ఇండియా ఘనంగా ముగించింది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను యువ భారత్ 2-2తో సమం చేసుకొని సగర్వంగా సత్తాచాటింది. ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదిరే బ్యాటింగ్‌తో జట్టును ముందుండి నడిపించగా, మిగతా సహచరుల నుంచి సహకారం లభించింది. ముఖ్యంగా సిరీస్?లో ఓవల్ వేదికగా జరిగిన చివరి టెస్టులో టీమ్ఇండియా థ్రిల్లింగ్ విక్టరీ అందుకుంది. అయితే సిరీస్ ఆసాంతం టీమ్ఇండియ సమష్టి కృషితో రాణించింది. గిల్ 754 పరుగులతో సిరీస్‌లోనే టాప్ స్కోరర్‌గా నిలువగా, ఓపెనర్ కేఎల్ రాహుల్ 532 పరుగులతో ఆకట్టుకున్నారు. ఇక సీనియర్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా కూడా సత్తా చాటాడు. బ్యాటింగ్?లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్?లో 7 వికెట్లు తీసి రాణించాడు. రిషభ్ పంత్ 479 రన్స్ చేయగా, యంగ్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ 411 విలువైన పరుగులు చేశాడు. బౌలింగ్?లో మహ్మద్ సిరాజ్ 23 వికెట్లతో సత్తా చాటి, సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. అతడి తర్వాత భారత్?లో జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ చెరో 14 వికెట్లతో ఆకట్టుకున్నారు. ఆకాశ్ దీప్ కూడా 13 వికెట్లతో మెరిశాడు. ఇలా జట్టులోని అందరూ రాణించి, టీమ్ఇండియాకు అత్యుత్తమ సిరీస్?ల్లో ఒకటిగా ఈ పర్యటనను మలిచారు.అయితే సిరీస్?లో ఆఖరి మ్యాచ్ అనంతరం టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో టీమ్ మేనేజ్‌మెంట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ప్లేయర్?కు 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు' ఇచ్చింది. అయితే ఈ అవార్డు శుభ్‌మన్ గిల్ లేదా రాహుల్, జడేజా, పంత్, జైస్వాల్?ను వరిస్తుందని అనుకుంటే మేనేజ్‌మెంట్ యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ఎంపిక చేసింది. అతడికి సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ఈ మెడల్ అందించాడు. దీంతో డ్రెస్సింగ్ రూమ్‌లో ప్లేయర్లంతా చప్పట్లతో సుందర్?ను ప్రశంసించారు.దీనిపై సుందర్ స్పందించాడు. ఇంగ్లాండ్ గడ్డపై వరుసగా నాలుగు మ్యాచ్?లు ఆడే అవకాశం దక్కడం గొప్ప అనుభూతి అని అన్నాడు. ఎప్పుడూ బాగా రాణించాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు. అలాగే ఒక జట్టుగా, తాము రోజూ కొత్త ఎనర్జీతో ఆడినట్లు తెలిపాడు. ముఖ్యంగా ఫీల్డింగ్ పరంగానూ ఒకరికొకరు అండగా నిలిటినట్లు పేర్కన్నాడు. ఈ ప్రజెంటేషన్‌కు సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. అయితే ఈ సిరీస్?లోని తొలి మ్యాచ్?లో ఆడే అవకాశం సుందర్‌కు దక్కలేదు. కానీ, ఎడ్జ్‌బాస్టన్‌గా వేదిగకా జరిగిన రెండో మ్యాచ్‌లో సుందర్ బరిలోకి దిగాడు. అక్కడ్నుంచి వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లోనూ అతడు ఎంపికయ్యాడు. ముఖ్యంగా మాంచెస్టర్ టెస్టులో జడేజాతో అద్భుతంగా భాగస్వామ్యం నిర్మించాడు. సూపర్ సెంచరీతో భారత్‌ను ఓటమి నుంచి తప్పించి, డ్రా చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. మొత్తం ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 47.33 సగటుతో 284 పరుగులు చేశాడు, ఇందులో ఒక సెంచరీ, ఓ హాఫ్ సెంచరీ ఉన్నాయి. ఇక బౌలింగ్‌లోనూ ఏడు వికెట్లు పడగొట్టి రాణించాడు. ముఖ్యంగా లార్డ్స్ టెస్టులో తీసిన నాలుగు వికెట్లు అత్యంత కీలకం అయ్యాయి.

## టీమిండియాలో ఊహించని మార్పులు

### జట్టు సారథ్య బాధ్యతలపై ఉత్కంఠ




ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ డ్రా అయిన తర్వాత టీమిండియా నెక్స్ట్ టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి? ఏయే ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది? సూర్యకుమార్ యాదవ్, బుమ్రా వంటి సీనియర్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉందనే వార్తలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆసియా కప్ 2025 కోసం టీమిండియా సన్నద్ధమవుతోంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ నెలలో యూఏఈలో జరగనుంది. భారత్ గ్రూప్ %ూ%లో పాకిస్థాన్, యూఏఈ, ఒమాన్‌తో కలిసి ఉంది. ఈ టోర్నమెంట్ కోసం భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్‌లో ఆడే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. అతనితో పాటు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సి ఉండటంతో, సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవచ్చు. సూర్యకుమార్ యాదవ్ గైర్హాజరీలో, జట్టు సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో యువ ఆటగాళ్లైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఆసియా కప్ జట్టులో తమ స్థానాలను పదిలం చేసుకునే అవకాశం ఉంది. స్థిరంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ కూడా జట్టులో చోటు దక్కించుకోవచ్చు. కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో యువ బ్యాట్స్‌మెన్లు సంజు శాంసన్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్, రింకూ సింగ్లకు కూడా చోటు లభించవచ్చు. ఆల్ రౌండర్ల విషయంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్లకు బాధ్యతలు అప్పగించవచ్చు. పేస్ బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ వంటి యువ పేసర్లు ఉండవచ్చు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అవకాశం ఉంది. వరుణ్ చక్రవర్తి టీ20ల్లో తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా రాణించాడు.

**ఆసియా కప్ కోసం భారత్ జట్టు:**

బ్యాట్స్‌మెన్లు: యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, శ్రేయాస్ అయ్యర్, తిలక్ వర్మ, రింకూ సింగ్.

వికెట్ కీపర్లు: సంజు శాంసన్, ధ్రువ్ జురెల్.

ఆల్ రౌండర్లు: హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్.

బౌలర్లు: ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ సిరాజ్.





## బెన్ స్టోక్స్‌పై సచిన్ టెండూల్కర్ ఆగ్రహం

ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌పై టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఐదు టెస్టుల అండర్సన్ -సచిన్ ట్రోఫీలో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌లో బెన్ స్టోక్స్ ప్రవర్తించిన తీరును తప్పుబట్టాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీకి చేరువైన టీమిండియా ఆల్‌రౌండర్స్ వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను డ్రాకు అంగీకరించాలని బెన్ స్టోక్స్ ఒత్తిడి చేశాడు. దానికి అంగీకరించకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బెన్ స్టోక్స్ నోరు పారేసుకున్నాడు. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ బౌలింగ్‌లో సెంచరీ చేస్తారా? అని హేళనగా మాట్లాడాడు. సెంచరీలు అనంతరం భారత్ డ్రాకు అంగీకరించినా.. జడేజాకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా స్టోక్స్ అసహనం వ్యక్తం చేశాడు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన స్టోక్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఘటన గురించి మాట్లాడిన సచిన్.. బెన్ స్టోక్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ విషయంలో ముమ్మాటికి అతనిదే తప్పన్నాడు. 'వాషింగ్టన్ సుందర్, జడేజా సెంచరీలు సాధించారు. ఇందులో క్రీడా స్ఫూర్తికి విరద్దంగా ప్రవర్తించడం ఏం ఉంది? ఈ ఇద్దరూ డ్రా కోసం గొప్ప పోరాటం చేశారు. ఇంగ్లండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అప్పటికీ సిరీస్ ఇంకా డిసైడ్ అవ్వలేదు. అలాంటి సమయంలో భారత ఆటగాళ్లు డ్రాకు ఎందుకు అంగీకరించాలి. ఇంగ్లండ్ ఆటగాళ్లకు వారు ఎందుకు విశ్రాంతి ఇవ్వాలి? హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ చేయాలనేది బెన్ స్టోక్స్ ఇష్టం. అది భారత్ సమస్య కాదు. నా వరకైతే జడేజా, సుందర్ చేసింది సరైనదే. వారు సెంచరీల కోసం కాకుండా డ్రా కోసం ఆడారు. ఆ పోరాటానికి ఫలితంగా శతకాలు దక్కాయి. వారు ఆరంభంలోనే ఔటై ఉంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిచేది కాదు. వారు బ్యాటింగ్‌కు వచ్చిన కొత్తలో హ్యారీ బ్రూక్ బౌలింగ్ చేయలేదు కదా..? ఇందుకు ఇంగ్లండ్ వద్ద సమాధానం ఉందా?ఈ విషయంలో భారత జట్టుకు 100 శాతం మద్దతు ఇస్తాను. అది గంభీర్, శుభ్‌మన్, జడేజా, వాషింగ్టన్ ఎవరైనా సరే.. వారికి నా మద్దతు ఉంటుంది. గత మ్యాచ్‌లో సుందర్ అద్భుతంగా ఆడాడు కదా? వేగంగా ఆడాల్సినప్పుడు ఆ బాధ్యతను పూర్తి చేశాడు.'అని సచిన్ ప్రశంసించాడు.

## శుభమన్ గిల్‌కు ఐసీసీ అరుదైన గౌరవం




టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచిన గిల్, ఇప్పుడు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఇది అతనికి నాలుగోసారి ఈ అవార్డు గెలుచుకునే అవకాశం వచ్చింది. జూలై 2025కు గాను ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ముగ్గురు ఆటగాళ్లు నామినేట్ అయ్యారు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ ఉన్నారు.జూలై నెలలో శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌లలో 94.50 సగటుతో ఏకంగా 567 పరుగులు చేశాడు. ఇందులో బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. అంతేకాకుండా, నాలుగో టెస్టులో 103 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రా చేయడంలో కీలక పాత్ర పోషించాడు. గిల్ ఇప్పటికే మూడు సార్లు (జనవరి 2023, సెప్టెంబర్ 2023, ఫిబ్రవరి 2025) ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఇప్పుడు నాలుగోసారి ఈ అవార్డును అందుకోవాలని ఆశిస్తున్నాడు. సౌతాఫ్రికాకు చెందిన ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల్లో అతను 265.50 సగటుతో 531 పరుగులు చేశాడు. మొదటి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు, రెండో టెస్టులో కెప్టెన్‌గా 367 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో టెస్ట్ క్రికెట్‌లో సౌతాఫ్రికా తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించి 7 వికెట్లు పడగొట్టాడు. అతని అద్భుతమైన ఆల్‌రౌండర్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు.ఇంగ్లాండ్ టెస్ట్ టీమ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా ఈ అవార్డుకు నామినేట్ అయ్యాడు. జూలైలో భారత్‌తో ఆడిన మూడు టెస్టుల్లో స్టోక్స్ 50.20 సగటుతో 251 పరుగులు చేసి, 26.33 సగటుతో 12 వికెట్లు తీశాడు. లార్డ్స్, మాంచెస్టర్ టెస్టుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను కూడా గెలుచుకున్నాడు. ఈ ముగ్గురిలో ఎవరు ఈ నెల అవార్డును గెలుచుకుంటారో చూడాలి.




# జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. "ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?" అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే" అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.



# ఈడీ విచారణకు హాజరైన విజయ్‌దేవరకొండ

అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో గత నెల 30న ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే నేడు విచారణకు రావాలని విజయ్‌కి నోటీసులు జారీ చేయగా.. తాజాగా అతడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే హీరోలు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండతో పాటు రానా దగ్గుబాటి, నటి మంచు లక్ష్మి వంటి వారికి కూడా ఈడీ నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఇప్పటికే విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్‌లు ఉండడంతో విచారణకు మరికొంత సమయం కోరాడు.

# సోషల్ మీడియా ట్రోల్స్‌కు స్పందించను : చిరంజీవి



సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌పై తాను స్పందించనని తెలిపాడు అగ్రనటుడు చిరంజీవి. ఫీనిక్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు నటుడు చిరంజీవి, తేజ సజ్జా. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన ఒక జర్నలిస్ట్ వలన వచ్చిందని ఈ విషయంలో అతడికి ఎప్పుడూ రుణపడి ఉంటానని చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంకి వచ్చి బ్లడ్ డోనేట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా బిడ్డ లాంటి తేజసజ్జాకు కూడా బ్లడ్ డోనేట్ చేసినందుకు ధన్యవాదాలు. రక్తదానం పేరు చెప్పగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ పుణ్యం. ఈ సందర్భంగా ఒక విషయం మీతో పంచుకోవాలి అనుకుంటున్నాను. ఎవరో ఒకరు రాజకీయ నాయకుడు కారణం లేకుండా నన్ను విమర్శించడం మొదలుపెట్టాడు. నేను ఇప్పుడూ రాజకీయల్లో కూడా లేను. అయిన కూడా అప్పుడప్పుడు విమర్శలు వస్తునే ఉంటాయి. అయితే ఈ నాయకుడు ఒకరోజు ఎదో ముంపు ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడ ఒక మహిళ అతడిని నిలదీస్తూ.. చిరంజీవిని అలాంటి మాటాలు అనాలని మీకు ఎందుకు అనిపించిందంటూ కడిగి పారేసింది. దీంతో ఆ వీడియో చూసి ఎమోషనల్ అయ్యాను. ఆ తర్వాత ఆమె వివరాలు తెలుసుకోగా.. చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే ఆమెకు గౌరవమని తెలిసి నాకు గుండె ఉప్పొగింది. అయితే సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై నేను ఎందుకు స్పందించరంటూ అందరూ నన్ను అడుగుతారు. నేను ఎప్పుడూ స్పందించను. నేను చేసే మంచి పనులు నాపై అభిమానుల ప్రేమే నాకు రక్షణ కవచాలు. విమర్శలపై నేను స్పందించాల్సిన పనిలేదు. నా మంచితనమే మాట్లాడుతుందంటూ చిరంజీవి చెప్పుకోచ్చాడు.

# వరుస ఫ్లాప్స్‌తో కనిపించకుండాపోయిన హీరోయిన్

**ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 కెరటంలో సిద్ధార్థ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు మరియు తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ తెలుగులో సినిమాలు తగ్గించింది ఈ వయ్యారి భామ. తెలుగులో రకుల్ నటించిన లాస్ట్ ఎనిమిది సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అలాగే హిందీలోనూ సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. ఇప్పుడు ఈ బ్యూటీ సినిమాల పరంగా సైలెంట్ అయ్యింది. సినిమాల్లో బిజీగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను పలకరిస్తుంది రకుల్. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలను వదిలింది ఈ వయ్యారి భామ.**





# చీరకట్టు కవిస్తున్న నిత్యశ్రీ

కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్‌లు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫొటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. చీరకట్టులో వయ్యారాలు ఒలకబోస్తూ క్యూట్ పోజులు ఇచ్చింది. ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## పుష్ప-2 తొక్కిసలాటపై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ తొక్కిసలాటలో ఒక మహిళ మరణించగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయంపై అందిన ఫిర్యాదును పరిశీలించిన జాతీయ మానవ హక్కుల కమిషన్, సినిమా థియేటర్ వద్ద తగిన భద్రతా చర్యలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తూ, మృతురాలి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని అలాగే ఈ సంఘటనపై పూర్తి నివేదికను సమర్పించాలని తెలంగాణ పోలీసులను ఆదేశించింది. కాగా.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

## బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా





**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశవ్యాప్తంగా వెనుకబడిన తరగతుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చింది. బీసీ (వెనుకబడిన తరగతులు) లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో ఢిల్లీలో ఆందోళన చేపట్టింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు సహా పలువురు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. వెనుకబడిన తరగతులకు న్యాయం జరగాలంటే నేషనల్ లెవెల్ లో సమగ్ర రిజర్వేషన్ విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ పరిమితులు బీసీ జనాభాకు అనుగుణంగా లేవని విమర్శించారు. తెలంగాణ నేతలు ఈ అంశంపై మద్దతుగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని ముమ్మరం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజు మాట్లాడుతూ, "దేశంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తప్పనిసరి. కేంద్రం వెంటనే స్పందించాలి. లేకపోతే రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ డిమాండును అమలు చేసి తీరుతారు. ఇది సామాజిక న్యాయం కోసం

## తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళి



**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ ఆగస్టు 6:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు మల్కాజ్గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ –%తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ గారి చేసిన త్యాగాలు, ఆలోచనలు ఎప్పటికీ ఆదర్శప్రాయమైనవే. వారి కలల తెలంగాణను సమగ్ర అభివృద్ధితో తీర్చిదిద్దడమే మనందరి కర్తవ్యంగా భావించాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ , జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,



**హనుమకొండ ఆగస్టు06( సమయం న్యూస్).:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కులోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రొఫెసర్ గా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ తహశీల్దార్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ కుటుంబ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ



**వెల్దుర్తి ఆగస్టు 6, (సమయం న్యూస్ ):** వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాని నిర్వహించారు, వెల్దుర్తి, మాసాయిపేట్, మండలాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సామాజిక తనిఖీ, వివరాలను వెల్లడించారు. ఇట్టి కార్యక్రమానికి అడిషనల్ పీడీ రంగాచార్యులు న్యాయ నిర్మాతలుగా, హాజరయ్యారు. మండలంలోని గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అవకతవకలు వివరాలు సేకరించారు. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహిస్తామని తెలిపారు. అభివృద్ధి పనులలో ఎటువంటి అవినీతికి పాల్పడేవారినైనా ఉపేక్షించలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్, రాజేందర్ రెడ్డి, ఎస్ ఆర్ పి గా, పాండురంగారావు, వెల్దుర్తి ఎంపీడీవో ఉమాదేవి, మాసాయిపేట ఎంపీడీవో విగ్నేశ్వర్, ఏపీవో రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..





**మూలకల పల్లి ఆగస్టు06( సమయం న్యూస్). :** ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు, ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**సంగారెడ్డి ఆగస్టు06( సమయం న్యూస్). :** భూముల రి సర్వే పైలట్ ప్రాజెక్టుతో భూ సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య అన్నారు. బుధవారం అందోల్ ఆర్డీవో కార్యాలయాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా అధికారి ఐనేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ... భూముల రి సర్వే కోసం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని ఆందోల్ డివిజన్ వట్పల్లి మండల పరిధిలోని షాహేద్ నగర్ (గట్టుపల్లి) గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. రిసర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తుది రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. పహానిలు, మోకాపై ఉన్న రైతుల వివరాలు, ల్యాండ్ అక్యుపేషన్ ప్రక్రియ భూముల రీమార్కులు వంటి అంశాలపై మినిట్ స్థాయిలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పైలట్ ప్రాజెక్టు ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు . భవిష్యత్తులో భూముల విషయంలో ఉన్న సందిగ్ధతకు ఈ రిసర్వే ప్రాజెక్టు ఒక తుది నివేదికల నిలవాలని కలెక్టర్ సూచించారు. రిసర్వే కు సంబంధించిన అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయడం, భూహక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**అందోల్ భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్**

అందోల్ ఆర్డీవో కార్యాలయం సందర్శన అనంతరం కలెక్టర్ ప్రావిణ్య అందోల్ లోని భవిత కేంద్రాన్ని సందర్శించారు . ఈ సందర్శనలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు భవిత కేంద్రంలోని పిల్లలకు అందిస్తున్న , వైద్య ,విద్య, రవాణా, పునరావా స పరికరాల వంటి సౌకర్యాల వివరాలను సమీక్షించారు. బోధనా విధానాన్ని,విద్యార్థుల హాజరు రిజిస్టబు పట్టికను , ఆహార నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భవిత కేంద్రానికి విద్యార్థులు రెగ్యులర్ గా హాజరయ్యేలా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిజియోథెరపీ కౌన్సిలింగ్ స్పీచ్ తెరపి స్పెషల్ ఎడ్యుకేషన్ సపోర్టు లాంటి సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వారి అభ్యసన ప్రగతిని తరచూ మూల్యాంకనం చేయాలన్నారు.

**తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిది**

అందోల్ ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పాల్గొన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మల్లికార్జున స్వష్ఠ సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శి గా నిలిచారన్నారు. రైతుల కోసం నిరంతరం పోరాడిన ఆచార్య జయశంకర్ సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించింది తెలంగాణ అభివృద్ధిలో ఆయన కలిగించిన ప్రేరణ గుర్తు చేశారు.

**సాండ్ బజార్ సందర్శించిన కలెక్టర్:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అందోల్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక సరఫరా పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తగిన మోతాదులో ఇసుక అందించడంతో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకోని అవసరమైన కోట్ల డిమాండ్ కనుగొనండి ఇసుక సరఫరా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మాధురి. జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్ , ఆందోల్ ఆర్డీవో పాండు, ఆందోల్ తాసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఐ ఈ ఆర్ పి అధికారి విజయ చారి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి





**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలోని**

**కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్**

**హనుమకొండ ఆగస్టు06( సమయం న్యూస్).:** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం ( కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కేజీబీవీ లోని తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ సదానందం, పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలోమౌళిక వసతులు కల్పన కు ప్రతిపాదనలు పంపాలి

**కలెక్టర్ విజయేందిర బోయి**

**నవాబ్ పేట మండలం యెన్మన్ గండ్ల గ్రామంలో అంగన్ వాడి కేంద్రం,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ చేసిన కలెక్టర్**



**మహబూబ్ నగర్ ఆగస్టు06( సమయం న్యూస్). :** ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తరగతి గదుల్లో ఫ్యాన్ లు, లైట్ లు ఏర్పాటు,బాలురకు టాయిలెట్ నిర్మాణం,రిపేర్ లకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారంనవాబ్ పేట మండలంయెన్మన్ గండ్ల గ్రామంలో అంగన్ వాడి కేంద్రాన్ని,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు.తొలుత అంగన్ వాడి కేంద్రం ను తనిఖీ చేశారు.అంగన్ వాడి కేంద్రం లో ఎంత మంది పిల్లలు ఉన్నారు.ఎంత మంది వచ్చారు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.29 మంది పిల్లలకు గాను 19 మంది పిల్లలు హాజరు అయ్యారని సి.డి.పి. ఓ వివరించారు..ఆహారం మెనూ అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ చేశారు, కేంద్రంలో ముందుగా పిల్లల వివరాలు అడిగింది ఎంతమంది ఉన్నారు రోజు ఎంతమంది వస్తారు మొత్తం 29 మంది ఉన్నారు కానీ ఈరోజు 19 మంది వచ్చారు అని చెప్పారు, అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం ఎగ్ బిర్యాని ,పప్పు అందించారు,పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్‌వాడీ టీచర్ ను ఆదేశించారు. అంగన్ వాడి లో ఫ్యాన్ కు రెగ్యులేటర్,టాయిలెట్ రిపేర్ చేసి రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం నాణ్యతలో అందించాలని సూచించారు కదా ఇప్పటినుంచి అలా చేయకండి కర్రీ మంచిగా వేయండి అని చెప్పింది. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు నేర్పించాలని సూచించారు పాఠశాల ప్రాంగణమంతా పరిసరాలను పరిశీలించారు. స్కూల్ ఆవరణలో చెత్త నెల కొనడంతో ఎం.పి.డి. ఓ పంచాయతీ సెక్రెటరీ, ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు పాఠశాల లో,లైబ్రరీని పరిశీలించారు.లైబ్రరీలో స్విచ్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. లైబ్రరీని విద్యార్థులు వినియోగించు కొనేలా చూడాలని ఆదేశించారు. అధికారులు స్టడీ అవర్ లో విద్యార్థులచే చదివించాలని అన్నారు .పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ కు తవ్విన గుంట గమనించి పూడ్చి వేయాలని ఆదేశించారు. మూడవ తరగతి లో ప్రవేశించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అందరితో ఇంగ్లీష్ అక్షర మాల చదివించి, గుణింతాలు,కూడికలు గురించి విద్యార్థులను ఆరా తీశారు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం జంతుశాస్త్ర ప్రయోగశాలల ను కలెక్టర్ పరిశీలించారు. ఇంటర్ మీడియట్ రెండవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఎలా చదువు కుంటున్నారు ?ఇంటర్ తర్వాత ఏమి చేస్తారు?చదు వుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.. జూనియర్ కళాశాలలో టాయిలెట్ లు సరిపడా ఉన్నాయా అని ప్రిన్సిపాల్ ను అడిగారు విద్యార్థినులకు తప్ప విద్యార్థులకు,లెక్చరర్లకు టాయిలెట్ లు లేవని చెప్పడంతో కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు కళాశాలలో కావలసిన సదుపాయాలు, ఫ్యాన్ లు, లైట్, విద్యుత్,టాయిలెట్ నిర్మాణం కు ,కంప్యూటర్ లకు డెస్క్ టేబుల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ఎం.పి.డి. ఓ జయరాం నాయక్,ఎం.పి. ఓ నసీర్ అహ్మద్,డి.టి.సువర్ణ,అర్.ఐ.గాయత్రి, ఏ.పి. ఓ జ్యోతి తదితరులు ఉన్నారు

# యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి భరోసా జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 6 :( సమయం న్యూస్):** యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికత తో అత్యాధునిక వసతులు, ల్యాబ్లు, టాటా టెక్నాలజీస్ సహకారం తో యు-వతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్టు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇంతకుముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శిక్షకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరంపై బయట చర్చలు కాదు..

**- అసెంబ్లీలో చర్చ జరగాలి దోషులను శిక్షించాలి**

**మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి...**





**శేరిలింగంపల్లి ఆగస్టు 6 సమయం న్యూస్.**కే రాజు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కమిషన్ రిపోర్ట్ పై బయట చర్చలు కాదు అసెంబ్లీలో చర్చలు జరగాలని దోషులను శిక్షించాలని అసెంబ్లీలో జరిగే కమిషన్ రిపోర్ట్ చర్చలో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పాల్గొని వాస్తవాలను తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.

బుధవారం జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభల్లో చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ. కాళేశ్వరం పై గోష్ కమిషన్ రిపోర్ట్ పై మంత్రివర్గం సమావేశమై చర్చించి ఈ అంశంపై అసెంబ్లీలో చర్చించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు.అసెంబ్లీలో కాళేశ్వరం తీర్మానం చర్చల్లో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ తప్పనిసరిగా పాల్గొని జరిగిన విషయాన్ని వాస్తవాలను ప్రజలకు తెలపాలని అన్న మంత్రివర్గం ఆమోదం లేకుండా కాళేశ్వరం నిర్మాణం జరిగిందని కాళేశ్వరం కాదు కూలేశ్వరం అయిందా అని, కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అని బయట రకరకాల చర్చలు జరుగుతున్నాయని బయట చర్చలు కాదు, అసెంబ్లీలో చర్చలు చేస్తే ప్రజలు ఎవరు ఏంటి అనేది గుర్తిస్తారని అన్నారు. కాళేశ్వరం ముమ్మాటికి ఎత్తిపోతల పథకమే కానీ ఎక్కడ కట్టాలి ఎలా కట్టాలి నాణ్యత ప్రమాణాలు లేకుండా కట్టారని బ్యాంకులో 60,70 వేల కోట్లు అప్పు చేశారని ఇప్పటికే ఈ ప్రాజెక్టు పై 94 వేల కోట్ల ఖర్చు చేశారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని అసెంబ్లీలో చర్చ జరగాలని దోషులకు శిక్ష పడాలని ఆయన డిమాండ్ చేశారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ పై మరో మరో అధ్యయనం జరగాలని ప్రాజెక్ట్ చాలా నత్త నడకన జరుగుతుందని బ్యాక్ వాటర్ తో ఇబ్బంది అవుతుందని అప్పుడే సీపీఐ చెప్పిందని నికర జలాలను తీసుకుంటూ శ్రీశైలం బ్యాక్ వాటర్ ను వాడుకుంటూ కృష్ణ జిల్లాలను వాడుకోవాలని అప్పుడే చెప్పామని ఇప్పటికీ కొత్త ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పరిశీలించాలని అన్నారు.పాలమూరు జిల్లాలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పాలమూరు జిల్లాను కరువు నివారణ చేసి సశ్యశ్యామలం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో చేస్తుంది ధర్నాకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై నాన్చకుండా త్వరగా ఆమోదం తెలపాలని కోరారు. సినీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సినీ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తున్నామని మొండిగా వ్యవహరిస్తున్న నిర్మాతల మండలి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సినీ కార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఈనెల 13 నాటికి నకిరేకల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల మరింత పురోగతి.

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఆగస్టు06( సమయం న్యూస్). :** బుధవారం ఆమె కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహశీల్దార్లు,ఏపి ఎంలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువ శాతం ఉన్న మండలాలు ఈ నెల 13 నాటికి కనీసం 20 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు. పురోగతి తక్కువగా ఉండడానికి గల కారణాలను విశ్లేషించగా ఇసుక సమస్య ఉందని,ఎం పి డి వోలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక ,మెటల్, రా మెటీరియల్ సమస్యలు రాకుండా తహసిల్దార్లు పరిష్కరించాలని చెప్పారు. "మన ఇసుక మన వాహనం" ద్వారా ఇసుకను ఇచ్చే విధంగా చూడాలని, ఏ రీచ్ నుండి ఎంత ఇసుకని ఇస్తున్నారో మ్యాపింగ్ చేయాలని, ఈ విషయంలో ఆర్డీవో ఏ మండలం నుండి ఎక్కడ ఇసుక ఇవ్వాలో నిర్ణయించాలని చెప్పారు. ఇండ్లు మంజూరై నిర్మాణం చేసుకోలేని అతి బీదవారిని గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల ఋణం ఇచ్చేందుకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను ఈ నెల 8లోగా బ్యాంకులకు పంపించే బాధ్యత ఏపీఎంలపై ఉందని అన్నారు. ఎవరైనా స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యత్వం లేని వారు ఉంటే వారిని వెంటనే సభ్యులుగా నమోదు చేసుకుని వారికి లోన్ వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత అందరిదని, ఈ విషయంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలని, ముఖ్యంగా లక్ష రూపాయల రుణం ఇప్పించే విషయంలో కచ్చితంగా పురోగతి తీసుకువచ్చేలా ఏపిఎంలు పనిచేయాలన్నారు.

# ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ
- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపి సేవలు నిర్విరామంగా జరగాలి
- వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ఆగస్టు 06( సమయం న్యూస్). :** ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.టీబీ ముక్త్ భారత్, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిధిలో లక్ష్యాలను నిర్దేశించుకొని లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. ప్రతి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు. మనం తక్కువ ఇండ్లు కవర్ చేసినా నాణ్యతతో చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.

సీజనల్ వ్యాధులు నియంత్రణ కోసం అవసరమైన చర్యలు పటిష్టంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషంట్ వచ్చే రోగులకు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మల్లేరియా కేసు ప్రభావిత ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు అంతేకాకుండా దోమల నివారణకు స్ప్రే కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని అన్నారంప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అవసరమైనేవ్ యంత్రాలు పరికరాలు మరమ్మత్తులు ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 11న జరిగే



నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కట్టుదిట్టంగా జరగాలని, 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు మందులు పంపిణీ చేయాలని, ఆ రోజు మిస్ అయిన పిల్లలకు ఆగస్టు 18న తప్పనిసరిగా మందు అందేలా చూడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీప్రాంతంలో కలెక్టర్ విస్తృత పర్యటన





## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయ శంకర్ భూపాల పల్లి ఆగస్టు06( సమయం న్యూస్). : ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొదటగా పంకెన గ్రామంలోని కెజిబివి పాఠశాలను సందర్శించి 6వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్, వంట గది, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నాణ్యత లోపించకుండా చూసుకోవాలని, ఏవైనా జాప్యం లేదా నిర్లక్ష్యమైతే కఠిన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలని వారిలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు రాబొట్టొచ్చని సూచించారు. అనంతరం పలిమల మండలం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్నప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత కార్యాలయాల భవన నిర్మాణ పనులు,

ఏంఆర్ సి భవనాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ క్యాంపెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.

అనంతరం నర్సరీని పరిశీలించిన కలెక్టర్, నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. ఈ ప్రాంతం వెదురు మొక్కల పెంపకానికి అనుకూలం కావడంతో వెదురు మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సూచించారు.

అక్కడి నుంచి మొదెడు రేంజ్ పరిధిలోని దట్టమైన అడవిలో పర్యటించి అటవీ శాఖ వాచ్‌టవర్, అడవుల సంరక్షణ, పెంపకానికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ అనిల్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ఎంపీడీఓ, తహసీల్ కార్యాలయాల సందర్శన**

**భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష**

**పీ.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ఎరువుల గోడౌన్ తనిఖీ**



**నిజామాబాద్, ఆగస్టు 06( సమయం న్యూస్). :** వేల్పూర్ మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్ లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. సాంకేతిక ఇబ్బంది కారణంగా కొంతమంది విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు కావడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజన్న తెలుపగా, కలెక్టర్ అప్పటికప్పుడు తన సమక్షంలోనే ఎఫ్.ఆర్.ఎస్ పద్ధతిన విద్యార్థుల హాజరును ఆన్లైన్ లో నమోదు చేయించారు. నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు హాజరు విధానం సంపూర్ణంగా అమలు అయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తితే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకువెళ్లాలని సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న

తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ. హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. కాన్పులు చేసేందుకు వీలుగా అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీణకు సూచించారు. జాతీయ నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ, వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల నిర్వహణ తదితర కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని అన్నారు. లింగ నిర్ధారణ, భ్రుణ హత్యలు వంటివి చోటుచేసుకోకుండా గట్టి నిఘా ఉంచాలని, ఏదైనా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, అలాంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కాగా, పీ. హెచ్.సీలలో బేబీ వార్మర్లు పని చేయడం లేదని తెలుసుకున్న కలెక్టర్, టీ.జీ.ఎం.ఎస్.ఐ.డీ.సీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి, వెంటనే అన్ని పీ. హెచ్.సిలలో బేబీ వార్మర్లకు మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట కొత్తవి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని, పూర్తి స్థాయిలో అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల పంపిణీ సమయంలో టోకెన్ పద్ధతి, క్యూ విధానాలను అమలు చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడి నుండి ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ బాలకిషన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు స్వికరిస్తున్నారా అని ఆరా తీసిన కలెక్టర్, ఆన్లైన్ వివరాలను పరిశీలించారు. ప్రజా పాలన సేవా కేంద్రం కొనసాగుతున్నట్లు ప్రజలకు తెలిసేలా ప్లెక్సిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతి కార్యదర్శి వినోద్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు అందరూ ఇళ్ళను నిర్మించుకునేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు.

# మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ఆగస్టు 6 , భద్రాద్రి కొత్తగూడెం (సమయం న్యూస్ )**

ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు , గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను ఇతర ఆహార పదార్ధం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాల్స్ సందర్శించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్,ఆగస్ట్.06( సమయం న్యూస్). :** బుధవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా కేంద్రంలోని తొర్రూరు బస్టాండ్ నందు ఏర్పాటుచేసిన ఆకాంక్ష హాట్ స్టాల్స్ సందర్శించారు. ఆకాంక్షిత గంగారం మండలం లో భాగంగా ఈనెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు తొర్రూర్ బస్టాండ్ నందు వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్ష హాట్ లో 20కి పైగా ప్రామాణిక సాంప్రదాయ ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం 12 స్టాల్స్ ద్వారా ప్రదర్శించారు. ఇట్టి ప్రదర్శనలో మహబూబాబాద్ జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాలు, ఆదివాసి కళాకారులు, గ్రామీణ పారిశ్రామికులు తయారుచేసిన ఉత్పత్తులు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను కొని, మహిళా సంఘాల కృషిని ప్రశంసించి వారి ఉత్పత్తులను రుచి చూశారు. ఇందులో ప్రధానంగా అడవిలో లభ్యమయ్యే ఇప్పపువ్వు ద్వారా లడ్డు తయారీ, మిల్లెట్ బిస్కెట్లు గిరిజన తేనె, చేతితో తయారయ్యే జ్యూట్ బ్యాగులు గిరిజన ఉత్పత్తులు మరియు మరెన్నో ప్రత్యేక ఉత్పత్తులు ఇట్టి ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మీర్జా మునవర్ బేగ్, మహబూబాబాద్ తాసిల్దార్ రాజేశ్వర్, అస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ హల్కే, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, %వీజూహీూ% పిడి విజయ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కొరకు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డిసిపి( అడ్మిన్)శ్రీ ఎన్ రవి



**హనుమకొండ ఆగస్టు06( సమయం న్యూస్).:** వరంగల్ కమిషనర్ అఫ్ పోలీస్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ సార్ ఆదేశానుసారం జులై 1 2025 నుండి జులై 31.2025 వరకు జరిగిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత పై సమీక్ష మరియు కార్యచరణ అంశంపై సుబేదారిలోని అసంత భవన్ నందు యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్ పెక్టర్ . శ్యాంసుందర్ అధ్యక్షతన సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా హాజరైన వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల నుండి వచ్చిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్ మరియు ఇతర ప్రతినిధులతో ముఖ్య అతిధి శ్రీ ఎన్ రవి అడిషనల్ డి సి పి గారు మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది పిల్లల్ని సంరక్షించడం జరిగిందని అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి ఎటువంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా వివిధ శాఖల అధికారులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగస్వాములైన టీం సభ్యులందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, అసిస్టెంట్ కమిషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ వినోద,యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్ పెక్టర్ జె శ్యాంసుందర్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వరంగల్ చైర్ పర్సన్ వసుధ, జనగామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ఉప్పలయ్య, హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, బాలల సంరక్షణ విభాగం అధికారులు ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు చాణిక్య, రజిత, రాజకుమారి తదితరులతో పాటు సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్ బత్తుల కర్ణ తదితరులు పాల్గొన్నారు. అందరికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు ఆచార్య



# కొత్తపల్లి జయశంకర్ సార్

**తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కే రవీందర్ గౌడ్**

వికారాబాద్ జిల్లా: కొడంగల్ నియోజకవర్గం:బొంరస్ పేట మండలంఈరోజు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ యొక్క జన్మదిన సందర్భంగా బొంరస్ పేట మండలం విద్యా వనరుల కేంద్రం వద్ద మరియు మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతులు వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్ మరియు జిల్లా కోశాధికారి గౌరారం గోపాల్ మాట్లాడుతూ బ్రహ్మచారిగా ఉంటూ తెలంగాణ ప్రజలందరిని కూడా తాటిపైకి తెచ్చి తెలంగాణ రాష్ట్ర సాధన వల్ల వచ్చే ప్రయోజనాలను గణాంకాలతో సహా వివరించి మూడు పద్ధతులలో మనం తెలంగాణ రాష్ట్రం సాధించుకోవచ్చని ఒకటి భావజాల వ్యాప్తి రెండు ఉద్యమ పంత మూడు రాజకీయ ప్రక్రియల ద్వారా అని జయశంకర్ సారు సూచించేవారని వివరించారు. బాకార మల్లయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ నీళ్లు నిధులు